AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 221 | శుక్రవారం 12, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

- జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్
- రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని సిఎం హెచ్చరిక



**హైదరాబాద్,** అక్షిత ప్రతినిధి :

జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.



## ట్యాపింగ్‌పై అవసరమైనప్పుడు స్పందిస్తాం: సిపి

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో ఆనాటి పోలీసు ఉన్నతధికా రులు అరెస్ట్ అవగా.. వారి రిమాండ్ రిపోర్ట్‌లో అనేక కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపై హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డిమొదటిసారి స్పందించారు.

వార్త 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

వార్త 2లో

- పూలే జయంతి సందర్భంగా స్మరించకున్న కెసిఆర్
- తెలంగాణ భవన్‌లో నివాలి అర్పించిన కెటిఆర్


మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించు కున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకు న్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు.



## ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

జైలులో అరెస్ట్ చేసిన సిబిఐ

వార్త 2లో



## బీసీల రిజర్వేషన్లపై మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్

వార్త 2లో

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

వార్త 2లో



**మా నాయకుడు రేవంత్ రెడ్డియే మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య**

బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు.



## నాది కాంగ్రెస్ రక్తం.. టికెట్ ఇస్తే గెలిచినట్టే..: వీహెచ్

వార్త 2లో



## ఘనంగా రంజాన్ వేడుకలు

**హైదరాబాద్,** అక్షిత ప్రతినిధి :

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా జరుగుతున్నాయి. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.



## స్థిరమైన పాలన బిజెపికే సాధ్యం

**జిపు యాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి**

వార్త 2లో



వార్త 2లో

## బడుగు, బలహీనవర్గాల సమగ్రాభివృద్ధికి కృషి

**వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే నివాళి అర్పించిన ఎమ్మెల్యే హరీష్ రావు**

బడుగు, బలహీన వర్గాల బాగుకోసం మహాత్మా జ్యోతిబా పూలే చేపట్టిన కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే అని చెప్పారు.

# ట్యాపింగ్‌పై అవసరమైనప్పుడు స్పందిస్తాం: సిపి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో ఆనాటి పోలీసు ఉన్నతధికా రులు అరెస్ట్ అవగా.. వారి రిమాండ్ రిపోర్ట్‌లో అనేక కీలక విషయలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపై హైద రాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డిమొదటిసారి స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పారదర్శ కంగా విచారణ కొనసాగుతోందన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తామ న్నారు. పొలిటికల్ లీడర్ల నోటీసులపై త్వరలో వెల్లడిస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడు తూ...మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం పని చేస్తోందని లక్ష్మణ్ తెలిపారు. గత పాలకులు విస్మరిం చిన వర్గాలకు మోదీ సముచిత స్థానం కల్పిస్తున్నారని చెప్పారు. అభినవ జ్యోతి బాపూలే నరేంద్ర మోదీ అని కొనియాడారు. విద్యారంగంలోనే కాకుండా ఉపాధి రంగంలో సైతం అణగారిన వర్గాలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. విశ్వకర్మ యోజన ద్వారా బల హీన వర్గాలను మోదీ ఆదుకుంటున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 30% బీసీలకు సీట్లు ఇచ్చా రని తెలిపారు. గణాంకాల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు ఆడుతోందన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ బీసీ గణన అంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అడుగడుగునా అవమాన పరుస్తున్నారని ధ్వజమెత్తారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని .. ఆ ఎన్నికల్లో 46 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే సీఎం రేవంత్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల హక్కులను కాలరాస్తున్నారని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాది కాంగ్రెస్ రక్తం.. టికెట్ ఇస్తే గెలిచినట్టే..: వీహెచ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను మద్దతు ఇవ్వడం కొందరికి నచ్చడం లేదని, సీఎం పనిచేస్తున్నారు కాబట్టే సపోర్ట్ చేస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు అన్నా రు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. తనది కాంగ్రెస్ రక్తమని, ఖమ్మం ఎంపీ టికెట్ కోసం కాంగ్రెస్ హై కమాండ్‌ను అడిగానన్నారు. ఒకవేళ తనకు టికెట్ ఇవ్వకపోయినా తానేం తిరుగుబాటు చేయనని స్పష్టం చేశారు. 2019లోనే తాను ఖమ్మం నుంచి పోటీ చేయాలని ప్రయత్నం చేశానని.. రాజీవ్ గాంధీ ఆలోచన మేరకు ఖమ్మం నుంచి పోటీ చేయాలని అనుకున్నానని వీహెచ్ చెప్పారు. ఖమ్మం నుంచి పోటీ చేయడం కోసం అక్కడ గ్రౌండ్ వర్క్ కూడా చేశానన్నారు. తనకు టికెట్ ఇస్తే గెలిచినట్టేనని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తనను ఖమ్మంలో పోటీ చేయ మని చెప్పి, ఇప్పుడు తన భార్యకు టిక్కెట్ కావాలని అడుగుతు న్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పార్టీ హైకమాండ్ టికెట్ ఇస్తే ఖచ్చితంగా తన కోసం పని చేస్తామని అంటున్నారని చెప్పారు. సోషల్ ఇంజనీరింగ్ విషయంలో బీజేపీ , బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయకుండా చూసుకోవాలని వి.హనుమంతరావు సూచించారు.

# ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

## జైలులో అరెస్ట్ చేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు
## మా నాయకుడు రేవంత్ రెడ్డియే
## మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు.నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

## పూలే జయంతి సందర్భంగా స్మరించకున్న కెసిఆర్
## తెలంగాణ భవన్‌లో నివాలి అర్పించిన కెటిఆర్

**హైదరాబాద్,**



మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించు కున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తు చేసుకు న్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించే ందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నె ప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నా రు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టా టాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కుల వృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుత ఎన్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపె÷–టటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాద వులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్టాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ పూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ఎ÷–లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బ్జడెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామ న్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించు కొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని గుర్తుచేశారు. బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన హామీలని ఆచరణలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

# బడుగు, బలహీనవర్గాల సమగ్రాభివృద్ధికి కృషి

## వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే
## నివాళి అర్పించిన ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

బడుగు, బలహీన వర్గాల బాగుకోసం మహాత్మా జ్యోతిబా పూలే చేపట్టిన కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే అని చెప్పారు. ఆయన ఆశయాల సాధన, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి హరీశ్ రావు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే, బాబు జగ్జీవన్‌రాం కలలుగన్న పాలనను తాము నిజం చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సామాజిక సమానత్వ దిశగా కృషి చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి పూలే గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటుచేశామన్నారు. పూలే బీసీ విదేశీ విద్యానిధి పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 లక్షలు ఆర్థికసాయం అందించామని చెప్పారు. బహుజనుల కోసం ఆత్మగౌరవ భవ నాలు, బీసీల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామ ని గుర్తుచేశారు. వృత్తుల వారీగా ప్రోత్సాహకాలు అందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు. బడుగు, బలహీనవర్గాల సమగ్రాభివృద్ధికి కృషి చేశామన్నారు.

# స్థిరమైన పాలన బిజెపికే సాధ్యం

## జిపు యాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించా రు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కిషన్ రెడ్డి జీప్ యాత్ర ప్రారంభించారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూ, మతకలహాలు, అవినీతి కుంభకోణాలు జరుగు తాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వస్తే.. మళ్లీ కుటుంబపాలన వస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న రేవంత్

## ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆరోపణలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సిఎం రేవంత్ రెడ్డి అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నా రని... ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డిపై ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విరుచుకుపడ్డారు. మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారన్నారు. స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. పార్టీ మారిన కడియం, తెల్లం వెంకట్ రావుపై అనర్హత పిటిషన్ ఇవ్వడానికి కలిసే అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పోస్టల్ ద్వారా పార్టీ ఫిరాయి ంచిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు పిటిషన్ పంపుతున్నామని చెప్పా రు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మూడు మాసాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్నారు. అనర్హత వేటు వేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసెం బ్లీలో దీక్షలు చేస్తామని.. వారి ఇళ్ల ముందు నిరసన తెలుపు తామని అన్నారు. పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి మాట తప్పారని.. మరి ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలని ప్రశ్నించారు. మారిన ఎమ్మెల్యేలను కొట్టాలా? లేకపోతే... చేర్చుకుంటున్న రేవంత్‌ను రాళ్లతో కొట్టాలా? అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకుని కాంగ్రెస్ ఫిరాయి ంపుల తీర్మానం పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కన్ఫ్యూజ న్ పార్టీ అంటూ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.



# పూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి

## జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ వెల్లడి

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

మహాత్మ జ్యోతిరావు పూలేవర్ధంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా మంథనిలో ఘనంగా నిర్వహించారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద భీమ్ దీక్షతీసుకున్నారు. ఈ సందర్భంగామధుకర్ మాట్లాడుతూ..పూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. మహనీయుల ఆశయ సాధనలో భాగంగా భీమ్ దీక్షను తీసుకున్నట్లు తెలిపారు. దేశానికి పూలే, అంబేద్కర్ చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా సబ్బండ వర్ణాలకు సంక్షేమానికి పాటుబడిన గొప్ప వ్యక్తులు అని కొనియాడారు. నిరుపేదలు, స్త్రీ విద్య కోసం మహాత్మ పూలే ఎంతో కృషి చేశారని చెప్పారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ నివాసానికి సిఎం రేవంత్

## రంజాన్ విందు ఇచ్చిన అలీ

**హైదారాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్–ఉల్–ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడ షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలకు సీఎం పండుగ శు భాకాంక్షలు చెప్పారు సీఎం. వేడుకల్లో భాగంగా అందరితో కలిసి విందు ఆరగించారు సీఎం రేవంత్ రెడ్డి.అనంతరం సిఎంరేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సాయంత్రం హస్తినలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీకానున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3 ఎంపీ సీట్లలో అభ్యర్థుల ఖరారుపై ఢిల్లీ పెద్దలతో చర్చ చేయనున్నారు. మొత్తం 17 స్థానాలకు ఇప్పటివరకు 14 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది హైకమాండ్. ఇక ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై పార్టీ లీడర్లతో రేవంత్ చర్చిస్తారని తెలుస్తోంది.

# డాక్టర్ రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం - రఘునాథ్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రఘునాథ్ కార్యాలయం, కిన్నర గ్రాండ్ హెూటల్, హెచ్ఎంటి హిల్స్ కమ్యూనిటీ హాల్ లాల్లో కొండాపూర్, గచ్చిబౌలి శేర్లింగంపల్లి , భారతి నగర్, మియాపూర్, ఆఫీస్ పెట్, మాదాపూర్, చందానగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివి నగర్ , కూకట్పల్లి పార్ట్ 1లి డివిజన్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి , వారి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ గారు మాట్లాడుతు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలల్లో డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్దలందరూ కింది స్థాయిలో కష్టపడి డాక్టర్ రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా వారు అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపిటి జైపాల్, శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , మాజి చైర్మన్ నర్సింగ్ రావు , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , నల్ల సంజీవ్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ , వెంకట్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మోసిన్ పటేల్ , మహిపాల్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ జానకిరామ్మా రాజు, నాగేష్ నాయక్, బాష్పాక యాదగిరి, నాగమణి, శ్రీహరి గౌడ్, కాటా నరసింహ గౌడ్, రంజన్ గారు, లక్ష్మీ బాయ్ అక్క, సాయి చంద్, ముక్రం, సూర్య పాల్గొన్నారు.

## నీర్నెములలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చిన్నారులతో కలిసి ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించి అనంతరం సామాజిక కార్యకర్త నోముల యాదగిరి మాట్లాడుతు ఆయన గొప్ప సంఘ సంస్కర్త మరియు రచయిత, అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు విస్తరించిందని పూలే మరియు అతని సతీమణి సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారు అని, పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిదేవాడలో ప్రారంభించి నిమ్న కులాల వారికి విద్యా బోధన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని వారు అన్నారు,

## అట్టడుగు వర్గాల విద్యా చైతన్య స్ఫూర్తి ప్రదాత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహాత్మ జ్యోతి భా పూలే 197వ జయంతి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతి భా పూలే అని సామజిక వేత్త డా, పాలడుగుల సురేందర్ అన్నారు. దేశాయిపేట్ లోని పులే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధి కోసం మేధావులు, సమాజ హితం కోసం కృషి చేస్తున్న నాయకులు పాటుపడాలని పిలుపునిచ్చారు, రాజ్యాంగాన్ని కాపాడేందుకు బహుజనులందరూ కంకణబద్ధులై పోరాటం చేయాలని అన్నారు. దేశంలో దళిత పేద అట్టడుగు మహిళలకు విద్య నేర్పిన మహాత్ముడిగా చరిత్రలో నిలిచారని కొనియడారు, చట్టసభల్లో బీసీ లకు రిజర్వేషన్ కొరకు పార్లమెంటు లో బిల్లు ప్రవేశపెట్టలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సామజిక ,రాజకీయ వేత్తలు ఐత ఉషా భాస్కర్, జూలూరి శ్రీధర్, తాబేటీ వెంకట్ గౌడ్,సదానందం. విప్ప సుధాకర్, జన్ను చిన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పలు ఈద్గాలు సందర్శించి శుభాకాంక్షలు తెలిపినఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి:**

రంజాన్ పర్వదినం సందర్భంగా ఎల్బీనగర్ నియోజక వర్గంలో పలుచోట్ల జరిగిన రంజాన్ ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారి వెంట మల్కాజిగిరి భా ర స పార్టీ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



## సర్క్యులర్ 1894 ను అమలు చేయాలి

### నారి ఐలయ్య రాష్ట్ర కార్యదర్శి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సర్క్యులర్ నెం 1894 తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు.గురువారం నాడు చిట్యాల మండలం పేరపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 2023 డిసెంబర్ 14న తెలంగాణ గవర్నమెంట్ పంచాయతి రాజ్ %ఒ% రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన సర్క్యులర్ నెంబర్ 1894 ఎన్ఆర్ఈజీఏ / వర్క్ /2023 ప్రకారం ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ 32 జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని ఒక మనిషికి రోజు రెండు లీటర్ల వాటర్ సప్లై కి రెండున్నర రూపాయలు చొప్పున ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు అమలు చేసే విధంగా ఆదేశాలు జారీ చెప్పినప్పటికీ నేటికీ అమలు కావడం లేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 వ తేదీ నుండి దినసరు కూలి 300 రూపాయలు ఇస్తామని ప్రకటించిందని కానీ ఎండలు తీవ్రతరంగా ఉండడం మూలంగా కూలీలకు పనికి తగ్గ వేతనం రావడం లేదని సమ్మర్ అలవెన్స్ 30% అమలు చేయాలని, కొలతలు లేకుండా వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కూలీలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ప్రమాదంలో చనిపోయిన కూలీలకు 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దినసరి కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల కార్యదర్శి మెట్టు పరమేష్, మండల ఉపాధ్యక్షులు అరూరి నరసింహ, నాయకులు అంతటి యాదయ్య, అంతటి నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు వెంగలి రేణుక, ఉపాధ్యక్షులు బోడిగే శోభ, కార్యదర్శి అంతటి పార్వతమ్మ, సహాయ కార్యదర్శి అంజమ్మ, కోశాధికారి బొడిగే పారిజాత, రజిత, ప్రభావతి, ఉమా, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పవిత్ర రంజాన్ పర్వ దిన సంధర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గత నెల రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నియామ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ మాసం నేటి చివరి రోజు ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఈద్గాలో ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదర్ నగర్ డివిజన్ తో పాటు చుట్టూ పక్కల వివిధ కాలనీ ల మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఆ అల్లా దయతో మీరు కోరుకున్న విధంగా కోరికలు తీర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ..ముస్లిం సోదరి సోదరులకు హృదయ పూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియజేసిన అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులంతా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను పవిత్ర ప్రార్థనలతో ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఈటల రాజేందర్ ను మల్కాజ్గిరి ఎంపీగా గెలిపించాలి

### దేశం అభివృద్ధిలో నడవాలంటే మోడీ ప్రధానమంత్రి కావాలి

### ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి

**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

గురువారం బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్ లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో , హరిహర పురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో , సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ మరియు శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి మరియు వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి , మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి వైపు నడవాలంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మూడోసారి గెలవాలని దాని కొరకు రాబోయే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.





## సమాజ మార్పుకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా సమాజ మార్పుకు కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు.రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 197వ జయంతి సందర్భంగా వారు పాల్గొని పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ.. కుల వివక్షత పై తానే ఎదుర్కొన్న సంఘటనలకు,అసమానతులకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయడంలో సఫలీకృతమై స్వయంగా పాఠశాలలు ఏర్పాటు చేసి విద్య , సామాజిక మార్పు కోసం కృషి చేసిన గొప్ప సామాజిక సంఘ కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్ , పిట్ట మధుసూదన్ రెడ్డి , పిండి సైదులు , బాసాని సత్యనారాయణ , వేముల దయాకర్ , శ్రీశాంత్ , కోట పరమేష్,నరసింహ , లింగయ్య , బిక్షం , తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతీ రావు పూలే జయంతి వేడుకలు.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళల విద్యాభివృద్ధికి మార్గ దర్శి జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఎం.బి.సి చైర్మెన్ జెరిపేటి జైపాల్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంస్థల ప్రతినిధులు కలిసి జ్యోతీ రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా వారి జయంతి వేడుకలు నిర్వహించారు. ఇంటికీ దీపం ఇల్లాలు ఆ ఇల్లాలు చదువుకుంటే కుటుంబం అంతా విద్యా వెలుగులు విరజిమ్మి వారు అభివృద్ధి పథం లో నిలుస్తారు అని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పూలే అని అలాగే అణగారిన వర్గాల చైతన్యం కోసం నిత్యం అలుపెరుగని పోరాట పటిమ గల యోధుడు అని అయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోచయ్య , కాంగ్రెస్ పార్టీ సేవాదల్ నాయకులు శేఖర్, యూత్ కాంగ్రెస్ నేత రాథోడ్ సోషల్ మీడియా కన్వీనర్ కవిరాజ్ తలారి లు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా పలు ఈద్గా లు సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొన్నారు. ఖిలా వరంగల్, పోతన నగర్ ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా నివాసంలో ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, వారి తండ్రి నవీద్ బాబా, ఇతర కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రత్యేక వంటకమైన షీర్ ఖుర్మాను మంత్రి సురేఖ స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మండిబజార్ లోని ఖుర్షీద్ హెూటల్ యజమాని ఖుర్షీద్ ఆహ్వానం మేరకు వారి ఇంటిని సందర్శించి, ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కడియం కావ్య పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# దాహం.. దాహం!

మండుటెండలు ముంచుకు రావడంతో రాష్ట్రం దాహంతో అంగలారుస్తోంది. ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు అడుగంటగా, చెరువులు వట్టిపోయాయి. భూగర్భజలాలు ఏటికేడాది పాతాళం వైపు పరుగులు తీస్తున్నాయి. దీంతో ప్రతి సంవత్సరం తాగునీటి కోసం ప్రజలు వెంపర్లాడక తప్పని స్థితి ఏర్పడుతోంది. అయితే, గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. సార్వత్రిక ఎన్నికలు కూడా ఈ సమయంలోనే జరుగుతుండటంతో అధికార యంత్రాంగం దృష్టి అటువైపు కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంది. మరోవైపు రానున్న రోజుల్లో ఎండలు, వడగాడ్పులు మరింత ఉధృతంగా ఉంటాయన్న హెచ్చరికలు వాతావరణ శాఖ నుండి అందుతున్నాయి. జూన్ నెలాఖరులోనో, జులైలోనో రుతుపవనాలు పలకరించేంత వరకు ఈ స్థాయిలోనో, మరింత ఎక్కువగానో ఎండలు మండనున్నాయి. అదే జరిగితే తాగునీటి కొరత రాష్ట్రంలో మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. మార్చి నెల మధ్యలోనే రాష్ట్రంలో నీటి కొరత ప్రారంభమైంది. ఏప్రిల్ రెండవ వారానికే రాష్ట్రంలోని సగానికన్నా ఎక్కువ భాగంలోని ప్రజానీకం తాగునీటి కోసం తిప్పలు పడుతున్నారు. రాయలసీమలోని దాదాపుగా అన్ని జిల్లాలోనూ నీటి కొరత ఇప్పటికే తీవ్రస్థాయికి చేరింది.



రాష్ట్రంలోని 679 మండలాలకుగాను దాదాపుగా 500 మండలాల్లో తాగునీటికి కటకట ఏర్పడింది. సుమారుగా 400 మండలాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని మార్చి నెలాఖరులోనే సంబంధిత జిల్లాల కలెక్టర్లు ప్రతిపాదించారు. వాటిలో అధిక భాగం ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనాయని, వంద మండలాల్లో కూడా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను ప్రారంభించలేదని సమాచారం! పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లోని ఏడింటిలో మూడు రోజులకోసారి తాగునీటిని అందిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా కేంద్రమైన కడపతో పాటు పలమనేరు, పెనుగొండ, పొదిలి, హిందూపూర్, ఒంగోలు, పొదిలి పట్టణ స్థానిక సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. వీటన్నింటిలో ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరో 35 మున్సిపాల్టీల్లో రెండు, మూడు రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ జాబితాలో ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ కేంద్రం పులివెందులతో పాటు, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడి సొంత నియోజకవర్గ కేంద్రం కుప్పం కూడా ఉండటం గమనార్హం. పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్లే తిరుపతిలో కూడా రెండు, మూడు రోజులకోసారి నీటిని విడుదల చేస్తున్నారు. మరో 52 పట్టణ పట్టణ స్థానిక సంస్థల్లో రోజుకు ఒక పూట ప్రస్తుతానికి నీటిని ఇస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న నీటి నిల్వలను పరిశీలిస్తే ఈ మాత్రపు ఊరట కూడా ఎక్కువ రోజులు ఉండే పరిస్థితి లేదు. అధికారిక సమాచారం ప్రకారమే ఏప్రిల్ నెలాఖరు నాటికి దాదాపుగా 20, మే నెల రెండు, మూడు వారాలకి మరో 25 పట్టణ స్థానిక సంస్థల్లో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటనున్నాయి. అంటే, రానున్న రోజుల్లో ఏ స్థాయిలో నీటి ఎద్దడి ఉంటుందో ఊహించుకోవచ్చు.ప్రజల దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన ఈ సమస్యను ముఖ్యమంత్రిగాని, ప్రతిపక్ష నేతగాని నామమాత్రంగా కూడా ప్రస్తావించకపోవడం గమనార్హం. అక్కడక్కడ నిలదీసిన వారికి ఆపద మొక్కులతో ముఖ్యమంత్రి సరిపెట్టారు. వేసవిలో నీటి కొరత ఈ ఏడాది కొత్తగా వచ్చిందేమి కాదు. పైగా డిసెంబర్ నెలలోనే వేసవి, వడగాడ్పుల తీవ్రత గురించి వాతావరణ శాఖ హెచ్చరించింది. అయినా, ప్రభుత్వ యంత్రాంగంలో నామమాత్రపు చలనం కూడా లేదు. మార్చి నెల వరకు ఈ అంశంపై పూర్తి స్థాయిలో సమీక్ష సమావేశాన్ని అధికార యంత్రాంగం నిర్వహించలేకపోయిందంటే ఏ స్థాయిలో నిర్లక్ష్యం నెలకొందో అర్థం చేసుకోవచ్చు. రెండు, మూడు రోజుల క్రితం సాగర్ రిజర్వాయర్ నుండి చెరువులకు వదలిన నీరు ఎంతకాలం ఆదుకుంటుందో చూడాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్ లతో కలిపి రాష్ట్రంలో ఉన్న 108 రిజర్వాయర్లలో ప్రస్తుతం నామమాత్రపు నీటి నిల్వలే ఉన్నాయి. అధికార యంత్రాంగం ఇప్పటికైనా ఈ విషయంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలి. వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనంలో ఉంచుకుని, కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, అమలు చేయాలి.

# భారత యూనికర్న్‌లలో స్తబ్దత

**గతేడాది పోల్చితే తగ్గదల**

**ప్రపంచంలో కొత్తగా 171 ఆవిర్భావం**

**అమెరికా, చైనా నుంచి భారీగా చేరిక**

**హురున్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రిపోర్ట్**

**న్యూఢిల్లీ :**

భారత స్టార్టప్‌లు వెనుకబడి పోతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని బిజెపి వర్గాలు చేస్తోన్న ప్రచారానికి స్టార్టప్‌ల పెరుగుదల భిన్నంగా ఉంది. 2023లో భారత్‌లో యూనికార్న్‌లు పెరగాల్సింది పోయి.. పైగా ఒక్కటి తగ్గింది. భారత్‌లో 2022లో మొత్తం 68 యూనికార్న్‌లుండేవని.. గతేడాది ఈ సంఖ్యలో ఒక్కటి తగ్గి 67గా నమోదయ్యిందని హురున్ గ్లోబల్ యూనికార్న్ ఇండెక్స్ 2024 నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధిక విలువ కోల్పోయిన వాటిలో భారత్‌కు చెందిన బైజూస్ టాప్‌లో ఉంది. అయితే.. ప్రపంచ దేశాల్లో మాత్రం భారత్ ర్యాంక్ యథాతథంగా మూడో స్థానంలోనే ఉందని పేర్కొంది. బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8300 కోట్లు) పైగా విలువ చేసే స్టార్టప్‌లను యూనికర్న్‌లుగా గుర్తిస్తారు.

హురున్ రిపోర్ట్ ప్రకారం.. 2023లో ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 171 స్టార్టప్‌లు యూనికార్న్ హోదాను పొందాయి. ఏడాదిలో రెండు రోజులకు ఒక కొత్త యూనికార్న్‌లుగా మారాయి. ఈ ఏడాది జనవరి 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా మొత్తంగా 1,453 యూనికార్న్‌లున్నాయి. 2022తో పోలిస్తే 7 శాతం పెరిగాయి. కొత్తగా అమెరికాలో 70, చైనాలో 56 సంస్థలు యూనికార్న్ స్థాయికి చేరాయి. దాంతో పాటు యుఎస్‌లో 21, చైనాలో 11 కంపెనీలు ఈ హోదా నుంచి తప్పుకున్నాయి. ఇతర దేశాల నుంచి 45 కొత్త అంకురాలు యూనికార్న్‌లుగా నమోదయ్యాయి. కంపెనీల విలువ ఆధారంగా హురున్ గ్లోబల్ ఇండెక్స్ విడుదల చేసిన జాబితాలో బైట్ డ్యాన్స్ (180 బిలియన్ డాలర్లు), స్పేస్ ఎక్స్ (100 బిలియన్లు), ఓపెన్‌ఎఐ, యాంట్ గ్రూప్, షీన్ తదితర అగ్రస్థానంలో ఉన్నాయి. టాప్ 10లో ఒక్క భారత కంపెనీ కూడా లేకపోవడం గమనార్హం. అమెరికా ప్రపంచంలోనే మొత్తం 703 యూనికార్న్‌లతో అగ్రస్థానంలో ఉంది. చైనా 340




యూనికార్న్‌లతో రెండో స్థానంలో, 53 యూనికార్న్‌లతో బ్రిటన్ నాలుగో స్థానంలో నిలిచాయి. బైజూస్ 2022లో దాదాపు రూ.1.80 లక్షల కోట్ల విలువను కలిగి ఉండగా.. గతేడాది జాబితాలోనే లేకుండా పోవడం గమనార్హం.

**ప్రోత్సాహం తగ్గింది..**

భారత్‌లో స్టార్టప్ రంగానికి ప్రోత్సాహం తగ్గిందని హురున్ ఇండియా వ్యవస్థాపకులు అనాస్ రెహ్మాన్ జునైద్ అన్నారు. వెంచర్ క్యాపిటల్ట్‌లు భారీ పెట్టుబడులు పెట్టడం లేదని వెల్లడించారు.

# రిలయన్స్‌తో టెస్లా జట్టు..!

## భారత మార్కెట్‌పై ఎలన్ మస్క్ గురి

**న్యూఢిల్లీ :**

భారత మార్కెట్‌పై కన్నేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ ఇక్కడ వ్యాపార విస్తరణ కోసం ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండిస్ట్రీస్‌తో జట్టు కట్టనున్నారని తెలుస్తోంది. దీనికోసం రెండు సంస్థల మధ్య కీలక చర్చలు జరుగుతున్నాయి. రిలయన్స్ భాగస్వామ్యంలో టెస్లా దేశంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని వార్తలు వస్తున్నాయి. ఉమ్మడి భాగస్వామ్యంలో ఒక సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనను తాజాగా పరిశీలిస్తున్నట్లు హిందూ




బిజినెస్ లైన్ ఓ కథనం ప్రచురించింది. ఆ వివరాల ప్రకారం.. దాదాపు నెల రోజులుగా రిలయన్స్‌తో టెస్లా ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు. విద్యుత్ వాహనాల తయారీ, అమ్మకాలు సహా ఇతర అనుబంధ సేవలను రిలయన్స్ సమకూర్చనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అత్యధిక జనాభా గల దేశాల్లో ఇవి కార్ల వినియోగం అవసరమని ఎలాన్ మస్క్ ట్వీట్ చేసిన మరుసటి రోజే ఈ వార్తలు రావడం విశేషం.

భారత్‌లో టెస్లా కార్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలం సమకూర్చడానికి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు పలు ప్రతిపాదనలను టెస్లా ప్రతినిధుల ముందు ఉంచారని సమాచారం. తెలంగాణ ప్రభుత్వంతోనూ చర్చలు కొనసాగుతున్నటు తెలుస్తోంది. దాదాపు 2-3 బిలియన్ డాలర్ల (రూ.8-16వేల కోట్లు) వరకు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. కాగా.. కుడివైపు స్టీరింగ్ ఉండే కార్ల తయారీని జర్మనీలో ఉన్న టెస్లా ప్లాంట్‌లో ప్రారంభించినట్లు ఇటీవల రాయిటర్స్ తెలిపింది. వాటినే భారత మార్కెట్‌లోకి ఎగుమతి చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

## త్వరలోనే మోడీతో మస్క్ భేటీ..

భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఏప్రిల్ 22న ప్రధాని మోడీతో భేటీ కానున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత టెస్లా కార్ల తయారీ ప్లాంట్, పెట్టుబడులపై ప్రకటన చేస్తారని సమాచారం. అమెరికన్ కార్ల కంపెనీ టెస్లా అధినేత ఎలన్ మస్క్ డిమాండ్ చేసినట్లుగా ఇటీవల మోడీ సర్కార్ విద్యుత్ వాహనాల (ఇవి) పాలసీని ప్రకటించింది. ఇవిలపై అమాంతం దిగుమతి సుంకాన్ని తగ్గించింది. దేశంలో ఏదైనా కంపెనీ కనీసం రూ.4,150 కోట్లు పెట్టుబడిగా పెడితే చాలు పలు రాయితీలు పొందవచ్చు. ఈ రెండు ప్రధానాంశాలు కూడా టెస్లాను దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్లు స్పష్టమవుతోంది. కొత్త పాలసీ ప్రకారం.. ఇవి కంపెనీలు 35 వేల డాలర్ల (రూ.29లక్షలు) కంటే అధిక ధర కలిగిన కార్లను 15 శాతం సుంకంతో ఏటా 8,000 ఇవి కార్ల వరకు దిగుమతి చేసుకోవడానికి ఇవి పాలసీ అనుమతిస్తుంది. ప్రస్తుతం కార్ల ధరను బట్టి 70-100 శాతం వరకు దిగుమతి సుంకాలు అమల్లో ఉన్నాయి. భారత్‌లో ఎన్నికల వేళ టెస్లాకు అనుకూల విధానాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**బిజినెస్..**

# మారుతి సుజుకి కార్లు ప్రియం




**న్యూఢిల్లీ:**

దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన ఉత్పత్తుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. స్విఫ్ట్, గ్రాండ్ విటారా ఎంపిక చేసిన వేరియంట్ల ధరల పెంపు తక్షణమే అమల్లోకి వచ్చిందని బుధవారం వెల్లడించింది. స్విఫ్ట్ ధరను ఏకంగా రూ.25వేలు పెంచేసింది. గ్రాండ్ విటారా సిగ్మా వేరియంట్ ధరను రూ.19వేలు పెంచింది.

# ఇన్వెస్కోతో ఐఐహెచ్‌ఎల్ భాగస్వామ్యం

**ముంబయి :**

ఇరు సంస్థలు కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండస్‌ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్‌ఎల్), ఇన్వెస్కో ప్రకటించాయి. అలాగే ఇన్వెస్కో అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా లిమిటెడ్ (ఐఎఎంఐ)లో ఐఐహెచ్‌ఎల్ 60 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించాయి. కొత్తగా ఏర్పాటు చేసిన సంస్థలో ఇన్వెస్కోకు 40 శాతం వాటా ఉంటుంది. ఐఐహెచ్‌ఎల్, ఇన్వెస్కో సంస్థలకు స్పాన్సర్ హోదా ఉంటుంది. మారిషస్ ఆధారిత ఐఐహెచ్‌ఎల్‌కు పలు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సంస్థల్లో పెట్టుబడులు ఉన్నాయి.



# గడ్డిపల్లి కేవీకే ను సందర్శించిన థియో వాన్ డి సాండే

మాజీ సీనియర్ పాలసీ అడ్వైజర్, డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ మంత్రి, నెదర్లాండ్స్



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గురువారం నాడు థియో వాన్ డి సాండే, మాజీ సీనియర్ పాలసీ అడ్వైజర్, డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ మంత్రి, నెదర్లాండ్స్ ప్రభుత్వం పర్యటనలో భాగంగా గడ్డిపల్లి కేవీకే ను సందర్శిచారు. నెదర్లాండ్స్ ప్రభుత్వ సహకారంతో ఏబీఎఫ్ (గతంలో ఏ పి ఎన్ ఎల్ బి పి ) అనేక పరిశోధన మరియు విస్తరణ ప్రాజెక్టుల ద్వారా ఎస్ ఏ ఐ ఆర్ డి /కేవీకే గడ్డిపల్లికి మద్దతిచ్చింది. మినిస్ట్రీ ఫర్ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్‌లో ఈ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా థియో ఏపీ ఎన్ ఎల్ బి పి కి నిధులు సమకూర్చడంలో మరియు పర్యవేక్షించడంలో చాలా కీలక పాత్ర పోషించారు. తన అధ్యయన పర్యటనలో థియో ప్రాజెక్ట్‌లను అమలు చేయడంలో ఏ పి ఎన్ ఎల్ బి పి తో సహకరించిన కొన్ని ఇన్‌స్టిట్యూట్‌లను మళ్లీ సందర్శించడానికి ఆసక్తి చూపారు. తదుపరి కేవీకేలో ఉన్న డేమో యూనిట్లను సందర్శించారు. ఎస్ ఏ ఐ ఆర్ డి/కేవీకే అనేది అనేక ప్రాజెక్ట్‌లను అమలు చేయడంలో చురుకుగా పాల్గొన్న అటువంటి కేంద్రాలలో ఒకటి కాబట్టి, అతను ఎస్ ఏ ఐ ఆర్ డి /కేవీకే ని మళ్లీ సందర్శించి, కేవీకే లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను తెలుసుకున్నారు మరియు అప్పుడు లబ్ధి పొందిన రైతులతో సమావేశమై వారి యొక్క అనుభవాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఐ ఆర్ డి /కేవీకే సెక్రటరీ డాఎఎ యం స్నేహలత, ఎస్ ఏ ఐ ఆర్ డి డైరెక్టర్ ఘంటా అమరేందర్ రెడ్డి, కేవీకే ఇన్చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్, కేవీకే శాస్త్రవేత్తలు, ఆఫీసు సిబ్బంది మరియు నెదర్లాండ్ ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందిన రైతులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## మేరాజుల్ ఉలూమ్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో స్థానిక మైనారిటీ సోదరులు గత 30 రోజులుగా పవిత్రమైన ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం మదరసా మేరాజుల్ ఉలూమ్ అనాథ పేద విద్యార్థులు అలాగే ఉపాధ్యాయులు ఈద్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ షంషీర్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పర్వదినం మనందరిలో సోదరుభావాన్ని పెంపొందించి మనలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు. రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్ పాషా, దస్తగిరి, మదరసా మేరాజుల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి చైర్మన్ డాక్టర్ శంషీర్ మండల ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# జనగామ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, రైతులకు భరోసా...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ వ్యవసాయం మార్కెట్లో కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం పట్ల సి ఎం రేవంత్ రెడ్డి స్పందించిన నేపథ్యంలో... కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ అధికారితో మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరగకుండా కనీస మద్దతు ధర ప్రకటించాలి .రైతులు రాత్రింబవళ్ళు కష్టపడి పంట పండించి మార్కెట్ కి పంటని తీసుకువస్తారు. మ్యాచర్ పేరు మీద తక్కువ రేటు పట్టించడం సరికాదు. అధికారుల ,ట్రేడర్స్ కుమ్మక్కై రైతులకి అన్యాయం చేస్తే కాంగ్రెసు ప్రభుత్వము సహించేది లేదు.ఏం హెచ్ పి రేటు రైతులకి ఇవ్వాలి కాంగ్రెసు పార్టీ రైతుల పక్షాన ఎప్పటికీ ఉంటది. అధికారులు, ట్రేడర్స్ ఇక ముందు మార్కెట్ లో ఎలాటి అవకతవకలు జరిగినా తీవ్రంగా చర్యలూ ఉంటాయి అని అధికారులపై మండిపడ్డారు.

# కడియం కావ్య కాదు.. మహమ్మద్ కావ్య నజరుద్దీన్: ఆరూరి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్యకి ఈ ప్రాంతంతో ఉన్న సంబంధం ఏంటో చెప్పాలని వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ డిమాండ్ చేశారు. ఆమె కడియం కావ్య కాదని, మహమ్మద్ కావ్య నజరుద్దీన్ అని అన్నారు. ఆమె అత్తగారి ఊరు గుంటూరు అని.. అక్కడి వాళ్లకి వరంగల్ పార్లమెంటు టికెట్ అవసరం ఏంటో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

సామాజిక విప్లవకారుడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి బాపూలే 198వ జయంతి వేడుకలను మునుగోడు లోని జ్యోతిబా ఫూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో గురువారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ తోట నరసింహ చారి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ స్థాపనకు అహర్నిశలు పాటుపడుతూ కులం మతం వర్ణ విభేదాలు లేనటువంటి సమాజం కోసం జ్యోతిబాపూలే అహర్నిశలు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు అక్షరమే ఏదో మదనానికి పాటుపడుతూ సమ సమాజానికి తోడ్పడుతాదని పూలే అక్షరాభ్యాసం నేర్పించి తన భార్యను ఈ దేశ తొలి మహిళా ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దిన ఘనత ఆయనదని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ పోగుల ప్రకాష్, బీసీ సంఘం నాయకులు ఈదులకంటి కైలాస్, సామాజిక ఉద్యమకారుడు వెంకటకృష్ణ చారి, ఉపాధ్యాయురాలు నాగ లక్ష్మి పాల్గొన్నారు.



# తెలంగాణలో కొన్నిచోట్ల ఈదురుగాలతో వర్షం

## హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**హైదరాబాద్,**

ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.9 డిగ్రీలుగా నమోదైంది. 69 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములుతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. వేడి తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది.

# భర్తకు భరణం చెల్లించాల్సిందే

## బాంబే హైకోర్టు కీలక తీర్పు

**ముంబయి,**

అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేదనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు.తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు. ఇప్పటికే గృహ రుణం చెల్లించడంతోపాటు ఇద్దరు పిల్లల పెంపకం తదితర బాధ్యతలు ఉన్నందున మాజీ భర్తకు భరణం చెల్లించే స్థితిలో లేనని ఆమె కోర్టులో వాదించింది. 2019లో ఉద్యోగానికి రాజీనామా చేశానని, ఆ సమయంలో ఎలాంటి ఆదాయ వనరులు లేవని ఆ మహిళ పేర్కొంది. అయితే ఉద్యోగం లేకుండా తాను, పిల్లలను ఎలా చూసుకుంటుందో మహిళ వెల్లడించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం మహిళ తాను సంపాదిస్తున్న విషయాన్ని వివాదం చేయడం తగదని.. మహిళ తనకు ఉద్యోగం లేదని చూపించడానికి ఎలాంటి సాక్ష్యాలను సమర్పించలేదని జస్టిస్ దేశ్‌ముఖ్ చెప్పారు. అలాంటప్పుడు భర్తకు భరణం సమర్పించడంలో ఉన్న అభ్యంతరం ఏంటో మాజీ భార్య చెప్పాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న మాజీ భర్తకు ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాల్సిన బాధ్యత భార్యపై ఉందని చెబుతూ కోర్టు తీర్పు వెలువరించింది.

# ఉగ్రవాద నిర్మూలనకు మేం సిద్ధం

## పాక్‌లోనూ ఉగ్రవాదాన్ని తుదముట్టించగలం

## అందుకు సిద్ధమేనా : పాక్‌కు రాజ్‌నాథ్ సూచన

**న్యూఢిల్లీ,**

ఉగ్రవాద నిర్మూలన మీకు చేతకాకపోతే..మాతో చేతులు కలపండి..మేం సాయం చేస్తాం..ఉగ్రవాదాన్ని అణచివేస్తామని పాక్‌కు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. దేశంలో ఎన్నికల వాతావరణం నెలకొని ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్ పై దుష్ప్రచారం చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని చైనా, పాకిస్థాన్‌లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రధాని మోదీ అధికారంలో ఉండగా భారతదేశం నుంచి ఒక్క అంగుళం భూమినీ ఆక్రమించలేరని అన్నారు. ఉగ్రవాద భారాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాకిస్థాన్ భావిస్తే ఉగ్రవాద నిర్మూలనకు భారతదేశం సహకరించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. సంభాల్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించినప్పటి నుంచి వేర్పాటువాదం, రాళ్ల దాడి వంటి ఘటనలు జరలేదని చెప్పారు. కశ్మీర్ ప్రశాంతంగా ఉందని, తమనూ కశ్మీర్‌లో భాగం చేయాలని పీఓకే ప్రజలు చెప్పే అవకాశం ఉందని రాజ్ నాథ్ వివరించారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల పేర్లను చైనా మార్చేసింది. ఇది తీవ్ర దుమారం రేపింది. పేర్లు మార్చినంత మాత్రానా చైనాకు ఒనగూరేది ఏమీ లేదని భారత మంత్రులు ఘాటుగా స్పందించారు. చైనా స్థలాల పేర్లను భారత్ మారిస్తే అవి భారత్‌గా మారతాయా అని రాజ్ నాథ్ సూటిగా ప్రశ్నించారు.

# నాటి రైతంగ పోరాటం నేటికి స్ఫూర్తిదాయకం

## ఎఐకెఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

స్వాతంత్రానికి ముందు జరిగిన రైతన్న పోరాటం నేటికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సంఘ్ రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిపారని గుర్తు చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని దున్నేవారికే భూమి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించారని, పోరాటంలో 80 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు నాటి నుంచి నేటి వరకు రైతన్న సమస్యలపై సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమం చేశారని తెలిపారు. నాటి ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఒకే దేశం ఒకే మతం ఒకే ఆహారం ఒకే సాంప్రదాయం ఉండాలని కోరుకుంటున్నారని మోడీని మళ్లీ గెలిస్తే రాజ్యాంగం రద్దు అవుతుందన్నారు. బిజెపిని ఓడించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బిజెపి ప్రభుత్వంలో పేద ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. బిజెపిని ఓడించేందుకు అన్ని పక్షాలు ఏకమయ్యాయని అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతులై మోదీని గద్దె దించాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని కోరారు. వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన నాయకులను గెలిపించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధికంగా గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఉర్మిళ, గోవింద్ రెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

# ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక మతాల కలయికతో భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో మత సామరస్యం వికసించి మతోన్మాదులకు ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని వారు తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్ , మల్లు గౌతమరెడ్డి, బావండ్ల పాండు, తిరుపతి రామూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న బీర్ల ఐలయ్య

## రేవంత్ రెడ్డితో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో బుధవారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైయ్యారు. భువనగిరి లోక్ సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించేందుకు సమీక్ష సమావేశంలో సీఎం తో పాటు లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇతర ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ కి శాలువా కప్పి సన్మానించారు.



# జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం.

స్త్రీలు విద్యావంతులు కావలని కృషి చేసిన మహనీయుడు.

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు పిలుపునిచ్చారు. స్త్రీలు విద్యావంతులు కావాలని పాఠశాలలను పెట్టి విద్య నేర్పిన మహనీయుడని అన్నారు.గురువారం మహత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజీ రోడ్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహిళలు చదువుతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి జ్యోతిబాపూలే మహిళల చదువు కోసం స్వయంగా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు చదువు నేర్పించాడని తెలిపారు. అణగారిన వర్గాల వారికి సమాన హక్కులు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం పూలే కృషి చేశారన్నారు. సమాజంలో అసమానతలను నిర్మూలించేందుకు అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంటరానితనం, నిరక్షరాస్యత, కుల వివక్షపై శతాబ్దం క్రితమే పూలే ఉద్యమాలు నిర్వహించారన్నారు. సాంఘిక సమానత్వం కోసం కృషి చేశారన్నారు. మనిషిని మనిషిగా గౌరవించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని నమ్మిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజ, జడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి, జడ్పీ సీఈవో కిషన్ ,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జనరల్ సెక్రెటరీ దున్న శ్యామ్, కలెక్టరేట్ ఏవో మధుసూదన్ రెడ్డి ఆర్డిఓ వేణుమాధవ్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,డిఎల్పిఓ ఎస్తేర్ పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించండి.

**భువనగిరి పార్లమెంటు అభివృద్ధి సిపిఎంతోనే సాధ్యం...**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆమెమాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే సిపిఎం నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని అన్నారు. ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు పోరాట చరిత్రలేదన్నారు. కేవలం డబ్బు సంచులతో వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని విమర్శించారు. గతంలోటిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎలాంటి కృషి చేయని బూర నర్సయ్య గౌడ్ పార్టీ మారి బిజెపి తరపున పోటీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,బి ఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కు భువనగిరి పార్లమెంటు సరిహద్దులు తెలవమన్నారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో బిజెపి కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజా వ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్ లో ఆమోదింప చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని ఈ పరిస్థితిలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజల పైన ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని కాపాడుకునేందుకు ఎర్రజెండాలు ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాలన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ని నకిరేకల్, తుంగతుర్తి, జనగాం, ఇబ్రహీంపట్నం, మునుగోడు, ఆలేరు, భువనగిరి స్థానాల్లో గతంలో కమ్యూనిస్టులు గెలిచారని గుర్తు చేశారు. నేటికీ బలమైన కేంద్రాలుగా ఈ నియోజకవర్గాలు ఉన్నాయని ఈ ఎన్నికల్లో బూర్జువ పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన సిపిఎం గెలుపును ఆపలేరు అన్ని అన్నారు. ఏప్రిల్ 19న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కు సిపిఎం తరపున నామినేషన్ వేయనున్నామని దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ పాల్గొంటారని ఈ కార్యక్రమంలో సిపిఎం శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పల్లా కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

మాజీ సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ మాతృమూర్తి పల్లా సుశీల(63) ఇటీవలే మృతి చెందడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.గురువారం వారి నివాసంకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు.వారి వెంట మేయర్ పునుకోల్లు నీరజ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన మాజి సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ రుద్ర ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# సుమన్ యువ సేన ఆధ్వర్యం లో మజ్జిగ పంపిణీ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు. గురువారం పవిత్ర రంజాన్ తో పాటు సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న సునీతల పెళ్లిరోజు సందర్భంగా శంకర్ విలాస్ చౌరస్తా వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, సుమన్ యువసేన సభ్యులు గోపారపు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో బాటసారులకు మంచినీటితోపాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో యధావిధిగా కోర్టు చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేసి వేసవికాలం మొత్తం మజ్జిగ మంచినీరు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన సభ్యులు బోల్లం సురేష్, గుడిపాటి రమేష్, యాదా కిరణ్, బోవనగిరి విజయకుమార్, పాలవరపు నరసింహారావు, దారం రమేష్, శ్రీరంగం కళ్యాణ్, కందిమల్ల రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ మసూద్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈద్గాను నిర్మించాము...!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని అలీమ్ పూర్ గ్రామం లో పండుగ రోజు ప్రార్థన చేయడానికి ఈద్గా ను ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ తన తల్లి తండ్రులు.... (అబిదా బేగం హాశం సాబ్) స్మారకార్థం నిర్మించారు. గురువారం రోజు రమజాన్ పండుగ ప్రార్థనలు ఈద్గా లో భక్తి శ్రద్ధలతో సంతోషంగా ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారుల సైతం, ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు, జరుపుకొన్నారు. అనంతరం ఎంపీటీసీ మహమ్మద్ మస్జిద్ మాట్లాడుతూ మా అమ్మ నాన్నల జ్ఞాపకార్థం ఈద్గాను నిర్మించడం నాకు నా కుటుంబ సభ్యులకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు.ఈ కార్యక్రమం లో పేష్మాం, రావూల్ , అమీన్, మత పెద్దలు... గ్రామ ముస్లిం నాయకులు...ఇక్బాల్ ,అక్బర్ ,మక్బూల్. మదార్,నూరి.చాన్,హాసన్, నన్నేమియా,మొయిన్,పాషా, వసీమ్,ముజ్జు,నాగుల్ మీరా,గుమ్మాల్, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు





**చేర్యాల,ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి:**

రంజాన్ పండుగ సంధర్భంగా గురువారం మండలంలోని ఆకునూరు కాశ గుడిసెలు శభాష్ గూడెం తదితర గ్రామాలలో ముస్లిం మైనార్టీ సోదరులు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ వేడుకలను ఘనంగా నిర్వహించగా, చేర్యాల పట్టణంలోని ఈద్గా వద్ద సదర్ కమిటీ నాయకులు మహమ్మద్ ముఖిం, బబ్లు ఎజాజ్ , మొహమ్మద్ ఆదిల్ ఆధ్వర్యంలో ప్రార్థనలకు కావలసిన ఏర్పాట్లు చేయగా చేర్యాల పట్టణంతో పాటు పరిసర గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు 30 రోజులు కఠిన ఉపవాస దీక్ష లు నిర్వహించిన అనంతరం నిర్వహించుకునే రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్దకు వివిధ పార్టీల నాయకులతోపాటు, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి , వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి , బీఅరెస్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు , శివ గారి అంజయ్య, పలువురు నేతలు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి ఒక్క పండుగ మంచి శాంతియుత వాతావరణంలో జరపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాగే రానున్న రోజుల్లో కూడా సోదర భావంతో హిందూ ముస్లింలు కలిసి ఉండి శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మాజీ అధ్యక్ష కార్యదర్శులు బడే మియా, మొహమ్మద్ రఫత్, మాజీ ఉపాధ్యక్షులు మోసిన్, కమిటీ సభ్యులు మొహమ్మద్ సలీం, తాహెర్, బిలాల్, హనీఫ్,అఖిల్, తన్వీర్, అహ్మద్ మరియు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలంతా మతసామరస్యంతో ఐక్యమత్యంగా కలిసుండాలి

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**- కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అక్రమ్ తన స్వగృహంలో గురువారం నిర్వహించిన రంజాన్ వేడుకలలో ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్ని ఆతిథ్యం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సెక్యులర్ దేశమని సర్వ మతాలు సమానత్వంతో కలిసి జీవించాలని కోరారు.నెల రోజులపాటు పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసే రంజాన్ మాసం లౌకికవాదానికి ,మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. అన్ని సేవలకు మించి మానవసేవే అత్యున్నతమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి బాల నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,నాయకులు గంగూల రాజిరెడ్డి, కునూరి సాయి కుమార్ గౌడ్,పూస బాలకిషన్, మాధూరి జ్యోతి రామచంద్రన్, ఎండి రేహాన్, జిల్లా వెంకటేశం, పున్న జగన్ ,గుత్తా నర్సింహారెడ్డి,గోదాసు పృథ్వీరాజ్, బత్తుల కృష్ణ, రాయిని రమేష్, కక్కిరేణి విజయ్,సాల్వేర్ లింగం, ఎండి జెమీరుద్దీన్, కోట సుధాకర్, మోటే నరసింహ, మోటి రమేష్,యాదాసు యాదయ్య, ఎండి నాజర్, ఎండి మజీద్,కొండ బుచ్చిబాబు గౌడ్, నారపాక అశోక్, కూనూరి కృష్ణ, వెంకటేశం, సాల్వేర్ ప్రవీణ్ కుమార్,నోముల విష్ణు,నోముల ప్రవీణ్ కుమార్, సుర్వి సతీష్ గౌడ్,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాయల...?



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాయల నాగేశ్వరరావు పేరు ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిపాదించే యోచనలో ఉన్నట్లు సమాచారం.ఎంపీ టిక్కెట్ కోసం రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి ఇంకో వైపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్ పోటీ పడ్డ విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ ఈ ముగ్గురికి ఖమ్మం ఎంపీ టిక్కెట్ ను ఇచ్చేందుకు విముఖత చూపుతున్నట్లు తెలిసింది.నిజామాబాద్ జిల్లాకు చెందిన మండవ వెంకటేశ్వరరావు పేరు వినిపించినప్పటికి స్థానిక కాంగ్రెస్ నేతలు అంగీకరించనట్లు తెలుస్తోంది.దింతో జిల్లాకు చెందిన రాయల నాగేశ్వరరావు పేరు తెరపైకి వచ్చింది.రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు.రాయల కుటుంబం జన్మతః సీపీఎం కు చెందినప్పటికి అటుతర్వాత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం రాయల పనిచేస్తున్నాడు.రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రధాన అనుచరుడిగా ఉంటూనే జిల్లాలోని మంత్రులు పొంగులేటి తుమ్మల నాగేశ్వరరావు లతో సైతం సఖ్యత కలిగిన నేత గా సౌమ్యుడి గా పేరుంది.గతంతో పాలేరులో ప్రజారాజ్యం పార్టీ నుండి పోటీ చేసి మూప్పై వేలు పై చిలుకు ఓట్లు సాదించారు.ప్రజారాజ్యం పార్టీ వీలీనం అనంతరం కాంగ్రెస్ పార్టీలో విదేయుడిగా పనిచేస్తున్నారు. 2021 డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థి తాతా మధు తో పోటీ పడి ఓటమి పాలయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తగిన బలం లేకపోయినప్పటికీ హైకమాండ్ సూచన మేరకు పోటీ చేశారు. వీటన్నింటి నేపథ్యంలో రెండు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉంటున్నందున రాయల పేరు పరిశీలనలోకి వచ్చింది. ఇటీవల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవిని సైతం రాష్ట్ర ప్రభుత్వం రాయలకు ఇచ్చింది.దింతో పాటు రాయల నాగేశ్వరరావు కు జిల్లాలోని మిగిలిన నాయకుల ఆశీస్సులు కూడా ఉండటంతో ఆయన పేరు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.రాయలకు ఖమ్మం ఎంపి స్థానం కన్ఫామ్ అయితే బంపర్ మేజార్టీతో గెలిచే చాన్స్ ఉంది.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి : దళిత రత్న అయిత మల్లేష్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

సామాజిక సమానత్వం సామరస్యత లింగ వివక్ష శ్రీ విద్యాభ్యాసం కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని దళిత రత్న ఐత మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రామ్,మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రి భాయి పూలే విగ్రహాల నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతిని పురస్కరించుకుని ఐత మల్లేష్ ,దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గబ్బేట బాబు,మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య ,తీన్మార్ మల్లన్న టీమ్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి గాడిపల్లి యాకన్న లతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్బంగా మల్లేష్ మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం కృషి చేసిన జ్యోతీరావు పూలే సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి, అలాగే లింగ వివక్షతను తొలగించడానికి ఆయన విశేషంగా కృషి చేశారని ప్రపంచాన్ని మార్చగల సాధనం విద్య ఒక్కటే అని, సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి ప్రజలు జ్ఞానవంతులు కావాలని ప్రగాఢంగా నమ్మాడు. మొదటగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గానూ బాల, బాలికలకు పాఠశాలలను ప్రారంభించిన గొప్ప మహనీయుడు జ్యోతిబా పూలే అని అన్నారు. మహాత్మా జ్యోతీబా పూలే ఆలోచనలను ఆచరిస్తూ, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని దళిత రత్న ఐత మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడిపెల్లి సారయ్య, ఐత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలంలో ముస్లీం సోదరులు రంజాన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఈద్గాలో ఈద్ నమాజ్ నిర్వహించారు.నేలకొండపల్లి అనాసాగరం ముజ్జుగూడెం గువ్వలగూడెం పలు గ్రామాలకు చేందిన ముస్లీం సోదరులు హాజరై అలింగనం చేసుకోని ఈద్ ముభారక్ తెలిపారు.అనంతరం మిత్రులకు ఇతర సోదరులకు రంజాన్ ప్రత్రేక వంటకమైన సెమ్యా ఖీరా ను పంపిణీ చేశారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చేర్యాల,ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి:**

బలహీన వర్గాల శ్రేయస్సు సంక్షమమే లక్ష్యంగా సమసమాజ స్థాపనకు కృషి చేసిన జ్యోతిరావు పూలే గొప్ప సమతావాద దార్శనికడని.జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అభివర్ణించారు.గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు జ్యోతిరావు పూలే అండగా నిలిచారని, వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. నాటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ప్రజల్లో చైతన్యం కల్పించి గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, ఉద్యోగ సంఘ నాయకులు కోడిపెల్లి ప్రశాంత్ కుమార్,కాటం శ్రీనివాస్,కాటం రవి, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ వెంకటేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, నియోజకవర్గ పాకనాటి భాస్కర్, పట్టణ యువత అధ్యక్షులు బుట్టి సాయికుమార్, మద్దూరి కనకయ్య, పుట్ట ఐలయ్య, కొలుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చందకృష్ణ, బుట్టి శ్రీనివాస, కోశాధికారి దోమ శ్రీకాంత్, కార్యదర్శి చంద అనిల్, కె రాజశేఖర్, శ్రీరామ్ బాబు, బి శ్రీనివాస్, కె రాజు, బి అనిల్, ఏ రాజశేఖర్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## 'దేవర' నార్త్ హక్కులను సొంతం చేసుకున్న ధర్మ ప్రొడక్షన్స్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది. రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్అలీఖాన్ కీలక పాత్రలో కనిపంచనున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

## పాటలతో ప్రయోగాలు చేశారు

ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం 'లవ్ మీ'. అరుణ్ భీమవరపు దర్శకుడు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించారు. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకురానుంది. కీరవాణి స్వరాలందించిన ఈ చిత్ర ఆడియో వేడుక మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కీరవాణి మాట్లాడుతూ 'ఈ సినిమాలో 'ఆటగదరా శివ..' అనే టైటిల్ సాంగ్‌ను రాశారు చంద్రబోస్.





## శివాని వెనకున్న రహస్యం

'అరణ్మనై' ఫ్రాంచైజీ చిత్రాలు తమిళంతో పాటు తెలుగులో కూడా ఆదరణ పొందాయి. హారర్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచాయి. ఈ సిరీస్‌లో వస్తున్న నాలుగో చిత్రం 'బాక్'. స్వీయ దర్శకత్వంలో సుందర్ సి హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో తమన్నా, రాశీఖన్నా కథానాయికలు.



## చెబుతావా ప్రేమను..

విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రత్నం'. హరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కార్తికేయన్ సంతానం నిర్మిస్తున్నారు. ప్రియా భవాని శంకర్ కథానా యికగా నటిస్తున్నది. శ్రీసిరి సాయి సినిమాస్ పతాకంపై సీహెచ్ సతీష్‌కుమార్, కే.రాజ్‌కుమార్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.



మెరిసిపోతున్న ప్రియాంక జవాల్కర్.

# అంతా ఒక్కటే









## ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా

## రంజాన్ నమాజ్‌లో వేలాది మంది

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నెల రోజుల రంజాన్ ఉపవాసాలు ముగిసిన అనంతరం గురువారం మిర్యాలగూడ పట్టణం, మండలంలోని ఈద్ గాహ్ లల్లో ఈదుల్ ఫిత్ర్ నమాజ్ వేలాది మంది నిర్వహించారు. పట్టణంలోని బంగారుగడ్డ ఈద్ గాహ్ వద్ద మౌలానా మహమ్మద్ వలియుల్లాహ్, టీక్యతండా ఈద్ గాహ్ లో మౌలానా మొహమ్మద్ మగ్దూమ్, హాఫిజ్ అక్బర్ మోహియుద్దీన్, అవంతిపురం ఈద్ గాహ్ లో ముఫ్తి మొహమ్మద్ ఇమ్రాన్, ముఫ్తీ మొహమ్మద్ రియాజ్ లు నమాజ్ నిర్వహించారు. స్థానిక బంగారుగడ్డ ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అవంతిపురం ఈద్గా వద్ద ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు భాయి భాయి అని సోదరుల వలె కలిసిమెలిసి ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా మిర్యాలగూడ ప్రజలు ఉండాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటామని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఎప్పుడూ ముందంజలో ఉంటారని ముస్లిం సోదరులందరూ కూడా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండదండగా ఉంటుందని మిర్యాలగూడ పట్టణంలో ముస్లింలు హిందువులు అందరూ కలిసిమెలిసి ప్రతి ఒక్క పండుగను ఐకమత్యంతో జరుకుంటామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పార్టీ ప్రతిష్టను పెంచుతూ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఘనతను ప్రజలందరికీ తెలియజేసేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, టీ.అర్జున్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ, జగ్గారెడ్డి, మోయిజ్, రుణాల్రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు అజహర్, ఇన్చార్జిలు బంటు లక్ష్మీనారాయణ, చల్ల వెంకన్న, గుంజ శ్రీనివాస్, కోడిరెక్క ఇంద్ర కుమార్, గోదాల జానకిరామ్ రెడ్డి, పందిరి కృష్ణ, అబ్దుల్లా, బల్గురు శ్రీనివాస్, గోవర్ధనచారి, శరత్, సోమగాని శ్రీను కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు అబ్దుల్లా ఉబ్బపల్లి కాశయ్య, సికిందర్ భాష, అంబటి వెంకటకృష్ణ, పళ్ళు మంగ్యానాయక్, పసుపులేటి శేఖర్, ఆకుల పరమేశ్వరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డ కొమ్ము రవి ని ఘనంగా సన్మానించిన నాయకులు



**చేర్యాల,ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన కొమ్ము రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా తన నివాసంలో ఆకునూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండీ. హైమద్ ఆధ్వర్యంలో రవిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైమద్ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కొమ్ము రవి అంచలంచలుగా ఎదిగి నాటి నుండి నేటి వరకు ప్రజలకు సేవలు అందిస్తూ, కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న రవన్నను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం దక్కడం సంతోషకరమని అన్నారు. కొమ్ము రవి ఎన్నికకు కృషి చేసిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఆకునూరు గ్రామ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార-యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, మరియు మెంటే ఉపేందర్, నీలం సన్ని, ఘనపురం వెంకటేష్, బోయిని రాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఘనంగా.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంసూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప సముదాయం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ అంటరాని జాతుల ముఖ్యంగా ఆడవారు కూడా చదువుకోవాలని విద్యాసంస్థల నెలకొల్పి ఎంతో కృషి చేశారని తన భార్య అయినటువంటి మాత సావిత్రిబాయి పూలేని పాఠశాలలో పాఠాలు చెప్పేవారు జ్యోతిబాపూలే సంఘసంస్కర్తగా ఆయన సేవలు మరువలేమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కలుమూరి కురుమయ్య మాదిగ ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు జానకి రామయ్య గడ్డం కురుమయ్య శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు...

## సోదర భావాన్ని పెంపొందిస్తూ చాటేదే రంజాన్ పండుగ..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ప్రేమ పూరిత భావాన్ని పెంపొందిస్తూ సోదర భావాన్ని చాటేదే.రంజాన్ పండుగ అని అన్నారు.బిఆర్ఎస్ నేత శంబిపూర్ కృష్ణ కౌన్సిలర్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ లో గురువారం. రంజాన్ పండగ సందర్భంగా దర్గాలోని వేడుకల్లో స్థానిక కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్ మరియు అర్కల అనంత స్వామి గార్లతో కలిసి పాల్గొన్న ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం. దర్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్, నాయకులు తిరుమలేశ్, ఉస్మాన్, జాకీర్, మోర హరీష్, మరియు నాయకులు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## భువనగిరి విస్తృత స్థాయి సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ బిజెపి విస్తృత స్థాయి సమావేశానికి బిజెపి బచ్చన్నపేట మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు... ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీదే అన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఉచితంగా రేషన్ బియ్యం నేటికీ అందిస్తున్నటువంటి పేదల దేవుడు నరేంద్ర మోడీ అన్నారు. భువనగిరి కోటపై బిజెపి జెండా ఎగర వెయ్యాలని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ ను అత్యధిక మెడితో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు కందుకూరి నవీన్ గౌడ్, మినలాపురం జలెందర్, మండల నాయకులు పురాణం రాంబాబు, నరేష్, కక్కర్ల చంద్రం గౌడ్, ఉట్కూరు కిషన్ గౌడ్, అంబాల రాములు గౌడ్, పులి రాజు, ఎల్లయ్య, ఎలికట్టే సత్యనారాయణ, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలి.



**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని వికారాబాద్ జిల్లా రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కొడంగల్ అంబేద్కర్ కూడలిలో రైతు సంఘం (ఏఐకేఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1929లో బీహార్ రాష్ట్రంలో జమీందార్ దాడులకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ఆ రాష్ట్ర రైతులంతా సంఘటితంగా పోరాడుతున్న క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న రైతుల సమస్యలపై ఉద్యమాలు కొనసాగించడానికి 1936 ఏప్రిల్ 11న లక్నో నగరంలో అఖిల భారత కిసాన్ సభ పేరుతో రైతు సంఘం ఆవిర్భవించిందని తెలిపారు. రైతు సంఘం ఏర్పడిన నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై గిట్టుబాటు ధరల కోసం పంట నష్టపరిహారాల కోసం అనేక పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల చేపట్టిన పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని స్పష్టం చేశారు. వేదికలపై రైతే రాజు అని, రైతే దేశానికి వెన్నుముకని ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించడంలో విఫలం చెందారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాలు ఎండి వరి మొత్తం పాడైపోయిందని నాణ్యమైన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలకు రైతులంతా సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాబ్యా నాయక్, భీమేష్, లక్ష్మీనారాయణ, గణేష్ రాథోడ్, అనిల్, సంతోష్, రాజు, రాంజీ, పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో రంజాన్ వేడుకలలో పాల్గొన్న పువ్వాళ్ళ, రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సైదా ఇంటిలో రంజాన్ సంధర్బంగా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు హాజరై రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.సేమ్యా ఖీరా సేవించారు.వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వడ్డె నారాయణరావు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు మంకెన రామక్రిష్ణ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ రేగురి హనుమంతరావు దోసపాటి శేఖర్ కోత్తపల్లి సుబ్బయ్య యడవల్లి నాగరాజు లంజంపల్లి వీరబాబు గట్టిగుండ్ల విజయ్ మహబూబ్ పాషా సోహెల్ అజీద్ సైధు రియన్ పాషా నాగుల్ పాషా జానీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ప్రకటించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దామళ్ళ సత్యం కోరారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించన పూలే జయంతి కార్యక్రమనికి ముఖ్య అతిది గా విచ్చేసిన సత్యం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ మహాత్మ పూలే కి భారతరత్న ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేశారు.సామజిక విప్లవకారుడు బడుగుల అసజ్యోతి మహిళా లకు విద్య నాదించిన మహానుభావుడు పూలే అని వారు కొనియాడారు అనంతరం మహిళకు పిల్లలకు పండ్లు పులిహోార పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కల్పన జాన్సీ ఖాన్ శ్రీను అన్నపూర్ణ జ్యోతి తులసి రమేష్ కొండలు లక్ష్మి విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుక



**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

ఒక సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ కొనియాడారు . వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. జ్యోతిభా పూలే జయంతిని పురస్కరించుకుని మహనీయుడికి నివాళులు అర్పించారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భీమేష్, లక్ష్మీనారాయణ, విక్రమ్, రఘు, బాబ్యానాయక్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యుల ఆర్థిక సహకారంతో జేఎన్టీయూ హైదరాబాదులో మొదటి సంవత్సరం మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న వైరాకు చెందిన పేద విద్యార్థి తెలగారపు రామకృష్ణకు కలెక్టర్ విపి గౌతమ్ చేతుల మీదుగా లాప్టాప్ ను బహుకరించడమైనది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. లాప్టాప్ కు ఆర్థిక సహకారం అందజేసిన చావా రమేష్ బాబు ఏపూరి నాగేశ్వరరావు ప్రభావతి మద్దినేని ప్రసాదరావు కాంపాటి చలపతిరావు ను పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వైవి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ కుటుంబ సభ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు వెలిశెట్టి నరసింహారావు మద్దినేని ప్రసాదరావు చావా రమేష్ బాబు కాంపాటి చలపతిరావు లింగం సతీష్ పాల్గొన్నారు. లాప్టాప్ ను అందుకున్న అనంతరం తెలగారపు రామకృష్ణ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సంస్థ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 12 ఏప్రిల్ 2024 | పేజీలు : 8


పూలే జీవితం ఆదర్శ ప్రాయం



వార్త 8లో

# పంచాయతీ కుస్తీ

- స్థానిక సంస్థలకు ఎన్నికలు
- ఆ తదుపరి ఎంపీటీసీ, జెడ్పీటీసీ..
- బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు




వార్త 2లో

పంచాయతీ కుస్తీకి సంకేతం.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధం. లోక్ సభ ఎన్నికల హడావుడి ముగియగానే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. షెడ్యూలు ప్రకారం జనవరిలోనే ఈ ఎలక్షన్స్ జరగాల్సి ఉన్నప్పటికీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో వాయిదా పడ్డాయి.

మేడ్చల్, అక్షిత బ్యూరో :



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ...

వార్త 8లో



## మహ్మద్ జావెద్ ఇంట్లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల

వార్త 8లో

## పూలేకు నివాళులు

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని వారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, పాల్గొన్నారు.



## దండ ఆశయ సాధనకు కృషి ..ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎన్ఎస్ యూఐ మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ స్వర్గీయ దండ శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దామని మిర్యాలగూడఎమ్మెల్యే బిఎల్ఆర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం దండ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక హౌసింగ్ బోర్డ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ స్వర్గీయ దండ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ చిన్నతనంలోనే ఎన్నో పదవులను చేపట్టి విద్యార్థులకు అండదండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన నేనున్నానంటూ ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి ఎంతో కృషి సల్పిన వ్యక్తి ...మిగతా 2లో



## పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు

వార్త 8లో

# దండ ఆశయ సాధనకు కృషి ..ఎమ్మెల్యే బిఎల్ఆర్





(మొదటి పేజీ తరువాయి)

వారి ఆశయ సాధన కోసంమనమందరము పాటుపడాలని వారి కుటుంబానికి మనమందరము ఎప్పుడూ అండగా ఉండాలని వారన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దండ శ్రీనివాస్ రెడ్డి చిన్నతనం నుండే ప్రతి ఒక్కరికి సహాయపడే మనస్తత్వాన్ని కలిగి ఉన్నటువంటి వారని, విద్యార్థి దశలోనే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసి అందరి మన్ననలు పొందిన వ్యక్తి అన్నారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులందరూ దండ శ్రీనివాస్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరికీ అండ దండగా ఉంటూ ఎన్ఎస్ యూఐ ని విద్యార్థి లోకానికి ఆదర్శంగా ఉంచాలని ప్రతి ఒక్క విద్యార్థికి నాయకులందరూ అండదండగా ఉంటూ వారి సమస్యలను తీర్చడంలో మేము ముందు ఉంటామని, అదేవిధంగా విద్యార్థులు చదువు కోవడంలో ముందుండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, రుణాల్ రెడ్డి, వార్డ్ ఇంచార్జ్ లు గుంజ శ్రీనివాస్, చల్లా వెంకన్న, బల్గూరి శ్రీనివాస్, మొల్లాల అమృతా రెడ్డి, గోవర్ధన చారి, కోడిరెక్క ఇంద్ర కుమార్, కరుణ, ఆకుల పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో అల్పాహార వితరణ చేశారు.

# పంచాయతీ కుస్తీ

## స్థానిక సంస్థలకు ఎన్నికలు ఆ తదుపరి ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

పంచాయతీ కుస్తీకి సంకేతం.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధం. లోక్ సభ ఎన్నికల హడావుడి ముగియగానే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. షెడ్యూలు ప్రకారం జనవరిలోనే ఈ ఎలక్షన్స్ జరగాల్సి ఉన్నప్పటికీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో వాయిదా పడ్డాయి. లోక్ సభ ఎన్నికల ప్రక్రియ జూన్ మొదటి వారంలో పూర్తికాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇందుకోసం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ బీసీ రిజర్వేషన్ ప్రాసెస్ ను కొలిక్కి తీసుకొచ్చే కసరత్తు మొదలు పెట్టింది. ఈ విషయంపై రాష్ట్ర బీసీ కమిషన్ కు గతంలోనే స్టేట్ ఎలక్షన్ కమిషన్ లేఖ రాసింది. ఇక ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళ్లగానే రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఆ వెంటనే స్టేట్ ఎలక్షన్ కమిషన్ ప్రకటన చేయనున్నది. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో ప్రణాళికను సిద్ధం చేసుకున్నది. షెడ్యూలు ప్రకారం ఈ ఏడాది జనవరిలోనే 'స్థానిక' సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పడటం, తాజాగా లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ కావడంతో అవి వాయిదా పడ్డాయి. పదవీకాలాన్ని పొడిగించాలని సర్పంచులు హైకోర్టును ఆశ్రయించినా చట్టం అందుకు ఒప్పుకోదని స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించాల్సి వచ్చింది. జూన్ లో ఎన్నికలు జరిగి లాంఛనంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కొలువుదీరగానే స్పెషల్ ఆఫీసర్ల పాలన ముగుస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను సైతం వీలైనంత తొందరగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తు న్నది. స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఎంత తొందరగా ముగిస్తే అంత తొందరగా పాలనపై ఫోకస్ పెట్టేలా సర్కారు ఆలోచన చేస్తున్నది. జూన్ చివరకు లేదా జూలై రెండో వారంకల్లా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను పూర్తి చేయాలని భావిస్తున్నది. ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్న గ్రామ, మండల స్థాయి పార్టీ లీడర్లు, కేడర్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రయారిటీ ఇచ్చేందుకు కాంగ్రెస్ యోచిస్తోంది.



# ఘనంగా.జ్యోతిబాపూలే జయంతి వేడుకలు...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధిలోని గండి మైసమ్మ చౌరస్తా వద్ద గల బొంగు నూరి ప్రతాప్ రెడ్డి ఆఫీస్ వద్ద మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా.నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ కే శంకరప్ప మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంగం దుండిగల్ పురపాలక అధ్యక్షులు ఇందారపు ఎల్లయ్య, క్రిష్ణ యాదవ్, మహేందర్ లు పాల్గొని జ్యోతిబా పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు..

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

**- ఐక్యతలేని జాతులుఅంతరించి పోతయ్**

**- జిల్లావెంకటేష్ మాదిగ**

**ఎం.స్. ఎఫ్. జాతీయసీనియర్ నాయకులు**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవానికి పునాదులు వేసినా ఉద్యమకారుడు మహానీయుడు జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయల అమ్మేవాడు కాలక్రమేంగా పిశ్వా పరిపాలన కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల ఇంటిపేరు పూలే గా మారింది. అణగారిన వర్గాలకు అండగా ఉండాలని నిమ్న కులాలను ఏకం చేస్తూ తల్లి సావిత్రిబాయి పూలే ఆడబిడ్డల చదువుకు అండగా ఉంటూ అడుగడుగునా ఆటంకాలు ఎదురైన అధిగమించి తల్లి సావిత్రిబాయికి అండగా నిలిచిన గొప్ప మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే మహనీయులు కలలుగన్న రాజ్య స్థాపనలో ఆనాడు పూలే అంబేద్కర్ గార్లు ఏ బాటలో నడిచారో అదే అదే బాటలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రకులాల పేదలను ఏకం చేసి రాజ్యం వైపు నడపాలి అప్పుడే మహనీయుల ఆశయాలు నెరవేరుతాయి లేదంటే రాజ్యానికి చాలా దూరంలో ఉన్నామని గమనించాలి ఓ పుణ్య దంపతులారా మీరే మాకు ఆదర్శం మహాత్మా జ్యోతిరావు పూలే తల్లి సావిత్రిబాయి పూలే



# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ









**ఈద్గా వద్ద ముస్లిం సోదరులకురంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి**


సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

రంజాన్ పర్వదిన సందర్భంగా ఈద్గాలో నమాజ్ అనంతరం ముస్లీం సోదరులను కలుసుకొని వారికి మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డిరంజాన్ శుభాకాంక్షలు తెలిపిఅనంతరం మీడియాతో మాట్లాడుతూ.పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ%శా% పేదల ఆకలి తీర్చే పండగ రంజాన్ అని అన్నారు. రంజాన్‌ను ఇస్లాం లోని దేవుని పేర్లలో ఒకటిగా భావిస్తారని ఇస్లామిక్ క్యాలెండర్లో 9వ నెలను రంజాన్ ను జరుపుకుంటారని తెలిపారు.ఈ రంజాన్ మాసంలో ఉపవాసం దీక్షలు చేసి ఈరోజుతో దీక్షలు ముగించుకొన్న ముస్లిం సోదరుల కోరికలు నెరవేరాలని అలాగే సమాజంలో మతసామరస్యం వెల్లివి రియాలని అన్నారు సూర్యాపేట మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి బి ఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ బూర బాల సైదులు గౌడ్.పుట కిషోర్ కాంగ్రెస్ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి వేనారెడ్డి మరియు మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమపూరిత భావాన్ని పెంపొందిస్తూ సోదర భావాన్ని చాటేదే రంజాన్ పండుగ.ఎమ్మెల్యే..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ లోని పలు ప్రాంతాల్లోని ఈద్గాల వద్ద నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంటీ గ్రౌండ్స్, వెంకట్ రాంరెడ్డి నగర్, గురుమూర్తి నగర్, గాంధీనగర్ విజయనగర్ కాలనీ, ప్రాంతాలలోని ఈద్గా వద్ధ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అల్లా రక్షణ, కరుణ, మీ అందరికీ సహాయ సహకారాలతో నాకు మూడవసారి 85576 ఓట్ల భారీ మెజార్టీతో విజయాన్ని అందించినారు. రానున్న రోజుల్లో పెండింగ్ లో ఉన్న ఈద్గాల నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు వంటి పనులను పూర్తి చేస్తానన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి చిరు జీవితాన్ని ఆనందంతో నింపీ పుణ్యకార్యాల వైపు ప్రజలంతా చైతన్యమై ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్



యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఎత్తరి మారయ్య, మైనారిటి నాయకులు అబ్దుల్ ఖాదర్, అలీ, రషీద్, హర్షద్, హఫీజ్, మతీన్, హమీద్, అక్బర్, అలావుద్దిన్, ఆసిఫ్, గౌస్ బాయ్, షకీర్, సంక్షేమ సంఘాల సభ్యులు సతీష్ గట్టోజీ, జల్ద లక్ష్మీనాథ్, బాలు నేత, నాయకులు లక్ష్మణ్, సోను, కార్తీక్, రమ్మీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...



# నేను గులాబీని వీడేది లేదు ...వరంగల్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆయన అనుచరులు గులాబీని వీడి కమలం తో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన నన్నపునేని నరేందర్ గులాబీని వీడి కాషాయం కండువా కప్పుకునేందుకు సిద్ధం ఐయినట్లు సమాచారం.నన్నపునేని గులాబీ ని వీడడం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ కు భారీ కుదుపు గా భావిస్తున్నారు.రాష్ట్రంలో పార్టీ నేతలు ఇతర పార్టీలకు మారుతున్నందున మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పార్టీని వీడుతున్నట్లు ప్రచారం సాగుతోంది%శా%. కాగ ఈనెల 13-15 న నన్నపునేని ఐదుగురు గులాబీ కార్పొరేటర్లు కాషాయం తీర్థం పుచ్చుకుంటూన్నట్లు తెలుస్తుంది ఇప్పటికే బిజేపి శ్రేణులు మాజీ ఎమ్మెల్యే ను పలు మార్లు కలిసి చేరిక పై మార్గాలు అన్వేషించినట్టు సమాచారం ఇదే విషయమై మాజీ ఎమ్మెల్యే ను వివరణ కోరగా ఇదంతా ఫేక్ న్యూస్ అని తాను కారు పార్టీ వీడి ఇంకో పార్టీకి వెల్లేది లేదనీ కావాలని కొందరు గిట్టని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కొట్టి పారేశారు. ఏది ఏమైనా కాలమే బావిష్యత్ నిర్ణయిస్తుంది అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా అంతటా 24 గంటలు పోలీస్ నిఘా

**రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.**

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపినారు. అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచాం, సరిహద్దు వెంట, రామాపురం %ఇ% రోడ్డు వద్ద, మట్టపల్లి బ్రిజ్జి వద్ద, దొండపాడు వద్ద, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద, చింత్రియాల వద్ద, బగ్గమాదారం వద్ద అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నం అన్నారు. ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నాం అన్నారు. అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు నేషనల్ హైవే65 పై టేకుమట్ల వద్ద, బీమారం వద్ద. పాతతిరుమలగిరి. వెలిషాల వద్ద, మామిల్లగుడెం వద్ద, శాంతినగర్ వద్ద చిల్లేపల్లి వద్ద, కుంటపల్లి వద్ద ఏర్పాటు చేశాం అన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన స్థాయికి అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు



నిర్వహిస్తున్నాము అన్నారు. స్వాధీనం చేసుకున్న నగదు మద్యంఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఈరోజు వరకు జిల్లా వ్యాప్తంగా 1 కోటి 71 లక్ష నగదు, 7 లక్షల 75 వేల విలువ గల మద్యం, 20 వెల విలువగల గంజాయి, 1 కోటి 14 లక్షల విలువగల ఆభరణాలు, 86 లక్షల విలువగల ఇతర విలువైన ఎలక్ట్రానిక్, డస్తువులు, ఇతర వస్తువులు సీజ్ చేశాం అన్నారు. అలాగే ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 75 లక్షల విలువగల మద్యం సీజ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 4 కోట్ల 55 లక్షల వివవ సీజ్ చేయడం జరిగినది అని ఎస్పి తెలిపినారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి ఉత్సవాలు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతోత్సవాలు ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి దళిత సంఘం జిల్లా నాయకులు పల్లేటి వినోద్ కుమార్ మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసందళిత గిరిజన జాతి సంక్షేమం కోసంస్త్రీ, పురుష సమానత్వం కోసంజీవితాన్ని అంకితం చేసిన యోధుడు పూలేకులవివక్ష మీద అలుపెరుగని పోరాటం చేసిన సంగ సంస్కర్తఅణ గారిన వర్గాల అభ్యున్నతికి మహిళ సాధికారతకు పాటుపడిన ధీరుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఆయన ఆశయ మార్గంలో ముందుకు నడవాలని ఆయన ఈ సమాజానికి పూలే అందించిన గులంగిరి పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదివి నేటి తరానికి అందించాలని నేటి రాజకీయాలు భ్రష్టు పట్టిస్తున్న నాయకుల ఆట కట్టించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు దళిత సంఘం



నాయకులు గాదెపాక రమేష్ , దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ ఊరుపక్క వెంకటయ్య, పి వంశి,ఎస్ కోటేష్, కె ప్రవీణ్, ఎన్ సైదులు, పూల చిన్న వెంకటయ్య, దోల్ దెబ్బ మండల నాయకులు మన్నాల మల్లయ్య, సత్తయ్య ,రాములు, యాదయ్య నరసింహ, వెంకటయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి పునాది పూలే .. ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు , దేశం కోసం బతికి విలువలను బతికించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బిఎల్ఆర్



విద్యారంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, పొదిలా శ్రీనివాస్, టీ. అర్జున్, గాయం ఉపేందర్ రెడ్డి, బసవయ్య, వెంకటేష్ గౌడ్, పొదిలా వెంకన్న, టీ. అశోక్, చౌగాని వెంకన్న, ముంద్లగిరి కాంతయ్య పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి సభ దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మిర్యాలగూడలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగమైన మహిళకు చదువు అవసరమని తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి ఆడపిల్లలకు చదువు నేర్పించిన మహానుభావుడన్నారు. అనేక అవమానాలకు గురిచేసి ఇబ్బందులు పెట్టినప్పటికీ అనుకున్న లక్ష్యం కొరకు ప్రయాణం చేసిన మహానుభావుడన్నారు జ్యోతిరావు పూలే అట్టడుగు వర్గాల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. భారత ప్రథమ సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన, సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘసేవకుడైన పూలే దేశంలో కులవ్యవస్థతకు వ్యతిరేకంగా కొట్లాడి, పేద, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తిరుమలగిరి అశోక్, నల్లగంతుల నాగభూషణం, వస్కుల మట్టయ్య డాక్టర్ రాజు, ముండ్ల గిరి కాంతయ్య, రెమడాల పరశు రాములు, పొలగాని వెంకటేశ్వర్లు, కోడిరెక్క మల్లయ్య, పోతుగంటి కాశీ, దేవయ్య జయరాజు, బొంగర్ల వెంకటయ్య, పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ...మంత్రి సీతక్క



**ములుగు అక్షిత ప్రతినిధి**

రంజాన్ పండుగ మత సామరస్యానికి సుహృద్భావానికి,సర్వ మానవ సమానత్వానికి కరుణకు దాతృత్వానికి ప్రత్యేక అని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారుగురువారం జిల్లా కేంద్రములో రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు,సోదరి మణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని గుర్తు చేశారు. క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ హమీద్ పటేల్ కి, దేశంలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు... బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండగ సందర్భంగా కొండాపూర్ కార్పొరేటర్ అమీర్ పటేల్ కి మరియు దేశంలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ముస్లింలు నెల రోజులు ఉపవాసం చేస్తూ, పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను పఠిస్తూ, జకాత్, ఫితర్ అనే దానధర్మాలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో కఠిన నియమాలతో నిర్వహించుకునే పవిత్రమైన పండుగ ఈ రంజాన్ అని అన్నారు.ఆ అల్లా మాలిక్ కరుణతో ముస్లిం సోదరులందరూ కలిసిమెలిసి సంతోషంగా ఆయురారోగ్యాలతో బతకాలని అన్నారు. ఇక భారత దేశంలో హిందువులు ముస్లింలు కలిసిమెలిసి, ముస్లింల పిలుపుమేరకు ఇఫ్తార్ విందులో పాల్గొంటూ రంజాన్ పండుగను ఎంజాయ్ చేస్తూ ముస్లింలందరికీ ఈద్ ముబారక్ తెలియజేస్తారు అని అన్నారు.



# భారత రైతాంగ పోరాట సారధి ఎఐకెఎస్


## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భారత రైతాంగ ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భూమిక పోశిస్తుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక సిపియం కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్ ) 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రైతులపై జరిగే నిర్బందాలను,అరాచకాలను ప్రతిఘటిస్తూ కౌలు తగ్గించాలని భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడింది. సాగు రైతులకు పట్టా హక్కులు కల్పించాలని,పన్నులు తగ్గించి వెట్టి చాకిరి రూపుమాపాలని రైతాంగాన్ని ఏకం చేసి చైతన్యం చేసింది.పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించాలని వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తుంది. నాటి నుండి నేటి వరకు అనేక రైతాంగ ఉద్యమాలకు సారధ్యం వహిస్తూ నేటి మోడీ ప్రభుత్వం అవలంబించే రైతు వ్యతిరేక మూడు చట్టాలపై దేశ వ్యాప్త రైతాంగాన్ని సంఘటితం చేసింది. విద్యుత్ సంస్కరణ చట్టం పేరుతో రైతులను వ్యవసాయానికి దూరం చేసి కార్పోరేట్లకు కట్టబెట్టే చర్యను ప్రతిఘటిస్తూ రైతుల గొంతుక వుతుంది. ఎన్నికల ముందు రైతులకు అనేక హామిలు ఇస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్న పాలకులపై నిత్య పోరాటాలు చేస్తూందన్నారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్,నాయకులు మామిడి వెంకట్ రెడ్డి,గాదే నరేందర్,కల్లూరి నగేష్,కందుల హనుమంతు, పిట్టల శ్రీను,ఎర్ర కాటమయ్య ,రవిందర్, శానగొండ వెంకటేశ్వర్లు, పొట్లచెర్వు నాగయ్య, గునగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపాలిటీకి తాగు నీటి కష్టాలు



**అక్షిత ప్రతినిధి, నాగార్జునసాగర్ :**

నందికొండ మున్సిపాలిటీలో మరోసారి నిలిచిపోయిన తాగు నీటి సరఫరా గురువారం పైలాన్ హిల్ కాలనీలల్లో తాగు నీళ్లను సరఫరా చేస్తున్న మోటర్లు చెడిపోవడంతో నీటి సరఫరా రెండు రోజులుగా కాలనీలలో తాగునీటి సమస్య తలెత్తింది.ప్రతి వేసవి కాలంలో తాగునీరు లేకప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు ప్రతిసారి మోటార్లు చెడిపోతున్న తగు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా నీటి సరఫరా పట్ల అధికారులు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి నందికొండలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యని తక్షణమే నిర్మూలించి నీళ్ల సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలి







## ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ పరిధిలోని సాలార్జంగ్ పేట ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు కలగజేయాలని అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు మాజీ సర్పంచ్ పారసీతయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జానీ బాయ్ సన ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ నజీరుద్దీన్ లాయర్ కొండల్ రెడ్డి చాంద్ పాషా కౌన్సిలర్ షాబుద్దీన్ గంధం యాదగిరి సైదా నాయక్ పాలూరి సత్యనారాయణ సిపిఎం నాయకులు ముత్యాలు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం...

## సామాజికవేత్త నల్ల నాగుల వెంకట చారి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న... సామాజికవేత్త నల్లనాగుల వెంకట చారి గురువారం రోజు మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కట్కూరు గ్రామానికి చెందిన గుజ్జుల కనకయ్య ఆకస్మిక మృతి చెందగా, వారి కుటుంబానికి సామాజికవేత్త నల్ల నాగుల వెంకట చారి సహకారంతో కట్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడగకుండానే సహాయం అందించిన నల్ల నాగుల వెంకట చారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, కార్యకర్తలు బొజ్జ వెంకటేష్ ,గౌడుగు కమలాకర్, బోయ సతీష్, బోయ వెంకటేష్, బోయ ప్రవీణ్ ,బోయ బాల నరసయ్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పూలే మార్గం అనుసరణీయం



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వి. రమేష్, హౌసింగ్ పి డి %ంః% జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ,రాజ్ కుమార్,సర్వే ల్యాండ్ రికార్డుల ఎడి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది హాజరై మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



# బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా మహాత్మాజ్యోతీ రావ్ పూలే 197 వ జయంతి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ వద్ద ఎంఎస్పి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అస్తిత్వ ఉద్యమాల పితమహుడు మహాత్మాజ్యోతి రావ్ పూలే 197 వ జయంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూభారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించి న వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు, నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని పీడిత వర్గాల అస్తిత్వ ఉద్యమాల కు ఆద్యుడి గా నిలిచాడని... అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు, సాంఘీక విప్లవ మూర్తి అని మహాత్మ జ్యోతిరావు పూలే ఒక సామాజిక విప్లవ యుద్ధం... అనేక సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి ఆలోచనపరమైన ఆశయ రూపం.. అన్యాయాలను, ఆధిపత్యాన్ని ఎదిరించిన అక్షర యుద్ధం... అజ్ఞానంతో నిండిన అట్టడుగు వర్గాలకు చైతన్య రూపం... మానవాళి చేతనే మహాత్మ అని పిలిపించుకున్న మట్టి మనుషుల మహోన్నత పోరాట శిఖరమని పూలే మహాశయా నీవు లేకపోతే



చీకట్లో మగ్గెటోల్లమని , అక్షరం తెల్వక అజ్ఞానంలో ఉండి ఆగమై పోయేటోల్లమని, అందుకే మీ శ్రమ, త్యాగం, పోరాటం, బడుగు వర్గాల పట్ల ఉన్న నిబద్ధత అనిర్వచనీయం. ఆ మహనీయుడు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే యస్సి, యస్ టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, ఎంపీటీసీలు నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్, అల్వాల రాధ ఎల్లయ్య, గౌడ సంఘం నాయకులు వనమైన వెంకటేష్ గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ , నాయకులు గంధమల కిష్టయ్య, రాజశేఖర్, పద్మశాలి నాయకులు మంగళంపల్లి భాస్కర్, రజక సంఘం నాయకులు దేవరకొండ మల్లేష్, వడ్ల సంఘం నాయకులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీపతి ప్రశాంత్, ప్రేమ్ కుమార్, కర్రే నరసయ్య, బాండ్లపల్లి అంజయ్య, బండపల్లి పాల్గొన్నారు...

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం నాయకులు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రంజాన్ పండుగ నేపథ్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు సిపిఎం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ, వంటి సత్కార్యాల ద్వారా ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని.మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ.. సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు జెల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రామన్నపేట వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, పిట్టల శ్రీను, కందుల హనుమంతు, బోయిని ఆనంద్ తదితరులు ఉన్నారు.

# ఎండిన పంటలకు ఎకరాకు 30 వెయ్యిల నష్టపరిహారం ఇవ్వాలి...సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించాలని సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రోజున బచ్చన్నపేట సిపిఎం కార్యాలయంలో శాఖా కార్యదర్శులు మండల కమిటీ సభ్యుల సమావేశం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మోకు కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటలు ఇప్పటికే 40% నిరంతక భూగర్భ జలాలు అడుగంటి పోయి పంటపొలాలు ఎండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి 25 వెయ్యిలనుండి, 30 వెయ్యిల వరకు పెట్టుబడి పెట్టి పెట్టిన పెట్టుబడిరాక రైతులు



అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారని... ఎండిన పంటలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బచ్చన్నపేట ప్రాంతం దక్కన్ పీఠభూమిలో అతి ఎత్తైన ప్రాంతంగా ఉండి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఎండిన పంటలను వ్యవసాయ అధికారులు ఎనమరేషన్ చేయాలన్నారు. ఎండాకాలం సమీపించడంతో నీటి కొరత చాలా తీవ్రంగా ఉందని నీటి కొరత లేకుండా ప్రభుత్వం చూడాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే తేమ పేరుతో ధాన్యం వ్యాపారులు మద్దతు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం తగిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, బైరగోని బలరాం, తడేం రాములు, పర్వతం నర్సింహులు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవయుగ వైతాళికులు సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం ఆధ్వర్యంలో టీజీవో భవనం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించినారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి జీవితాన్ని త్యాగం చేసి బాల్య వివాహాలు నిర్మూలనకు కృషిచేసి సత్యశోధక్ సమాజ్ స్థాపించి సమాజంలో ఉన్న కుల నిర్మూలన నీ నిర్మూలించడానికి నిరంతరం శ్రమించిన శ్రామిక జీవి మహాత్మా జ్యోతిరావు పూలే.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి అ ఈ కార్యక్రమంలో టి జి ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లోజి శ్రీనివాసరావు ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంటపల్లి సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ బానోత్ దర్రు వేల్పుల శ్రీనివాసరావు ప్రసన్న కుమార్ ఎన్ వి కృష్ణారావు కనపర్తి వెంకటేశ్వర్లు టీజీవో ప్రధాన కార్యదర్శి హరికృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# రంజాన్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలుగ జేయాలని కోదాడ పెద్ద మసీదు ఇమాం మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాదీ అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా సాలర్జంగ్ పేట ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు.రంజాన్ లో పాటించిన నైతిక జీవనం కొనసాగించాలని కోరారు. అల్లా దీవెనల తోనే రంజాన్ మాస ఉపవాస దీక్షలు విజయ వంతం అయ్యాయన్నారు. ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ



కార్యక్రమంలో బాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి, హమీద్ మౌలానా కౌన్సిలర్లు మథర్ సాహెబ్,షఫీ, షాబుద్దీన్ మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, ఎస్.కె నయీమ్, బాజాన్ ఖాజమైనోద్దీన్,బాగ్దాద్, బాషమియా, ఎజాజ్,ముస్తఫా, శంమీ , బాబా,మాజారోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో టిఆర్ఎస్ ఘన విజయం ఖాయం





## కార్యకర్తలతో మాట్లాడుతున్నఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి:**

టిఆర్ఎస్ పార్టీ ఎంతో బలంగా ఉంది. పార్టీ నుంచి ఎవరి బయటకు వెళ్లిన ఎటువంటి నష్టం లేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో కరెంటు కష్టాలు మంచినీటి కష్టాలు తెచ్చింది.ఇండ్లలో జనరేటర్లు ఇన్వర్టర్లను రిపేర్ చేసుకునే పరిస్థితి వచ్చింది. నీటి కోసం ట్యాంకర్ల చుట్టూ బిందెలు పట్టుకుని తిరిగే దుస్థితి దాపురించింది: ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలోని ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట్, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజన్ల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల. సమావేశం కొత్తపేట రాజధాని గార్డెన్స్ లో గురువారం ఉదయం జరిగింది. మల్కాజ్ గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తాతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు .టిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉందని. పార్టీ మారే వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. .జి హెచ్ ఎంసి ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ పార్టీని వీడిని వారు మరలా ఈ పార్టీ వైపు చూసే పరిస్థితి వస్తుందని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంతా క్షేత్రస్థాయిలో పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఎల్బీనగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ కు భారీ మెజార్టీని అందించాలని ఆయన సూచించారు. .తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంటు కష్టాలు మంచినీటి కష్టాలు పెరిగిపోయాయి అన్నారు. ప్రతి ఇంటిలో మూలనపడ్డ ఇన్వర్టర్లను ,జనరేటర్లను రిపేరు చేసుకుని దుస్థితి దాపరించిం దన్నారు .మంచి సేవ చేసే గుణమున్న రాగిడి లక్ష్మారెడ్డి ని మనం గెలిపించుకోవాలి. మనమే అభ్యర్థి అన్నట్లుగా కష్టపడి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం .కేసీఆర్ కి బహుమతి ఇద్దాం.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి,భవాని ప్రవీణ్ కుమార్, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు ,అధ్యక్షురాళ్లు ,పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ,పలు విభాగాల తాజా మరియు మాజీ కమిటీ ధర్మకర్తలు, మహిళలు ,కార్యకర్తలు ,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలేఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి:**

మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ కామినేని కూడలి వద్ద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన జ్యోతిరావు పూలే . ముఖ్యంగా మహిళ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసినటువంటి మహా గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవము

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గురు వారమురోజు ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలో గల తపస్వి ఫౌండేషన్ అనాధ శరణాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మరియు సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప మహనీయుడు " అని అన్నారు. సమాజంలో తరతరాలుగా అణగారిన వర్గాల సర్వతోముఖాభి వృద్ధికై 'సత్యశోధక్ సమాజ్' ను ఏర్పాటు చేసి ఈ వర్గాల అభ్యున్నతికోసం కృషి చేసిన గొప్ప మానవతా వాది. మానవుడు సర్వతోముఖాభి వృద్ధి చెందాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని భావించి శూద్రులకు, అతిశూద్రులకు ముఖ్యంగా మహిళల అక్షరాస్యతకై విశేషమైన కృషి చేశారు. తన భార్య అయిన సావిత్రి బాయి పూలేకు విద్య నేర్పించి తదనంతరం ఉపాధ్యాయ శిక్షణనిప్పించి 1848లో మహిళలకు తొలి మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారు. అలా శ్రీమతి సావిత్రిబాయి పూలే మనదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని అయ్యారు. తదనంతరం దాదాపుగా మరో 52 పాఠశాలలు ఏర్పాటు చేశారు. పూలేకు చిన్నతనంనుండే ఛత్రపతి శివాజీ, జార్జ్ వాషింగ్టన్ ల జీవితాలు ప్రభావితం చేశాయి. థామస్ రచించిన మానవహక్కుల పుస్తకం అతని ఆలోచనలను పదునెక్కించాయి. మహాత్మా పూలే రచయితగా, సంపాదకుడిగా ఈ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, అంటరాని తనానికి వ్యతిరేకంగా చైతన్యం కలిగించారు. అతను బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు. అలాగే వితంతువులయిన మహిళలకు పునర్వివాహాలకై ప్రజలలో చైతన్యం కలిగించారు. అనాధలకు మరియు వితంతు మహిళలకు అనేక శరణాలయాలు ఏర్పాటు చేసి, గర్భవతులైన వితంతు మహిళలకు పురుడులు పోయించి వారికి ఒక నీడ కల్పించారు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడైన లొంఖాండేతో కలిసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు కృషి చేశారు. జ్యోతిరావు పూలే దంపతులు తరతరాలుగా అణగారిన వర్గాలు మరియు మహిళల సర్వతోముఖాభి వృద్ధికై జీవితాంతం కృషి చేసివటువంటి పుణ్య దంపతు"లని కొనియాడారు. "నేటి యువత ఆ పుణ్య దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని మహిళా సాధికారతకు మరియు బహుజనుల బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేయడమే మనము వారికి అర్పించే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీమతి చందు శాంతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, శివరామకృష్ణ, ధర్మసాగర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

## ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2000 మంది పేదలకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసినట్లు బాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి తెలిపారు. గత పది సంవత్సరాలుగా బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ తో పాటు నీటి ఎద్దడి నివారణకు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా బోరు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రంజాన్ మాసం మొత్తం పేదలకు అనేక సహాయ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే చారిటబుల్ ట్రస్ట్ లక్ష్మన్నారు విద్యా వైద్యం నిత్యవసరాలు కనీస అవసరాలు తీర్చడమే బాబు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ...

జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...



జనగామ, అక్షిత ప్రతినిధి:

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నెలరోజులు ఉపవాస దీక్షలు చేపట్టి ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని, జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జనగామ పట్టణంలోని సిద్దిపేట్ రోడ్ లో గల ఈద్గాలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి విచ్చేసి ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన ఐక్యతకు నిదర్శంగా నిలుస్తాయని రంజాన్ ప్రతి ఇంట సుఖ సంతోషాలను కలిగించాలని... ఆ అల్లాను వేడుకున్నట్లు తెలిపారు. జనగామ నియోజక వర్గ ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మహ్మద్ జావెద్ ఇంట్లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం వైయస్సార్ నగర్ సమీపంలో ని రెడ్ హిల్స్ లో పవిత్ర రంజాన్ పండగ పురస్కరించుకొని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ నివాసానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి జావెద్ కు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సెమ్యా ఖీర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

మహాత్మ జ్యోతిరావు పూలే పుట్టినరోజు 1827 ఏప్రిల్ 11 సందర్భంగా ఆయన విగ్రహానికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తన ముగ్గురు గురువుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే ని కూడా ఒక గురువుగా స్వీకరించారని పూలే అంబేద్కర్ల భావజాలం కలిసిందే అంబేద్కర్ ఇజమన్నారు. చదువు తల్లి సావిత్రిబాయి పూలే సహకారం తోడు మాన్యవర్ కాన్షీరాం ఆచరణ కూడా ఇంకా బుద్ధిజంతో సహా నేటి భారత రాజ్యాంగం మన విముక్తికి తొలిమెట్టు.విద్య అంటే కేవలం చదవటం రాయటం మాత్రమే కాదు సామాజిక స్పృహను కూడా కలిగి ఉండటమన్నారు. కార్యక్రమంలో మాదిగ మహిళ రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపొడి వీరస్వామి మాదిగ జిల్లా నాయకులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జహాంగీర్ ను గెలిపిస్తే పేదల గొంతుక అవుతాడు- సిపియం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి




రామన్నపేట ప్రాంత ప్రజల పక్షాన ముప్పై సంవత్సరాలుగా నిరాటంకంగా ఉద్యమిస్తున్న పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహాంగీర్ ను అత్యధిక మేజారిటీతో ప్రజలు గెలిపించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. కొమ్మాయిగూడం గ్రామ శాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రామన్నపేట మండలంలో దర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల సాధనకోసం పాదయాత్ర చేసి అనేక దశలవారి ఉద్యమాలు చేసిన జహాంగీర్ ను పార్లమెంటుకు పంపే అవకాశం వచ్చిందన్నారు. మూసీ కాలుష్యంపై,ఆసీఫ్ నహర్ కాల్వపై ప్రజలను కూడగట్టి గ్రామ గ్రామాన తిరిగి ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించాడు. ఇండ్లు,భూమి లేని పేదలకోసం పోరాడి కేసులు, నిర్భందాలు అనుభవించాడు. డబ్బు రాజ్యమేలుతూ రాజకీయాలను కలుషితం చేస్తున్న వారిని ఓడించి తన జీవితాన్ని ప్రజలకు అంకితమిచ్చిన జహాంగీర్ ను గెలిపిస్తే పేదల గొంతుక అవుతాడన్నారు. జహాంగీర్ కు ఓటు వేస్తే నిజాయితీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించిన వారమవుతామన్నారు. రాజకీయాలకు,కులమతాలకు అతీతంగా సిపియం ను బలపర్చి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర కాటమయ్య,రవిందర్,అంతటి సత్తయ్య, పొట్లచెర్వు నాగయ్య, గునగంటి మల్లేశం, ఆకిటి మల్లేషం,సాగర్ల శేఖర్,ప్రశాంత్,శీను తదితరులు పాల్గొన్నారు.


# పూలే జీవితం ఆదర్శ ప్రాయం

## పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

అక్షిత ప్రతినిధి, నాగార్జునసాగర్ :

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పైలాన్ కాలనీ 9వ వార్డులో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ పూలే పోరాటస్ఫూర్తి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు నాటి సమాజంలో పెత్తందారీ వ్యవస్థను సవాల్ చేసి నిలబడి విద్యాభివృద్ధికి పూలే దంపతులు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగం నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,ప్రసాద్, నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి,పగడాల నాగరాజు,ఉంగరాల శ్రీను, మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అక్షిత ప్రతినిధి, నాగార్జునసాగర్ :

ఏప్రిల్ 11 సామాజిక విప్లవకారులు సంఘసంస్కర్త బీసీ ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా నాగార్జున సాగర్ లో ఓబిసి అధ్యక్షులు జంగన్న ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. గురువారం పైలాన్ జెన్కో అతిథి గృహం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా ఓబిసి అధ్యక్షులు జంగన్న మాట్లాడుతూఅట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు నాటి సమాజంలో పెత్తందారీ వ్యవస్థను సవాల్ చేసి నిలబడి విద్యాభివృద్ధికి పూలే దంపతులు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగం నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు ఈ కార్యక్రమంలో వేణు గోపి మని చంద్రకాంత్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

చేర్యాల,ఏప్రిల్ 11 అక్షిత ప్రతినిధి:



మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంక్షేమ సంఘం మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఆధునిక భారతదేశ మొట్టమొదటి సంఘసంస్కర్తలని పేర్కొన్నారు. మనువాద భావజాలం ఈ దేశపు 90% మూలవాసులను బానిసలుగా చేసిన విధానాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే తూర్పారాబట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల నాగేశ్వర రావు,జి. బాబు, మల్లిగారి శ్రీనివాస్, బాబు,లింగం, రామగళ్ళ నాగరాజు, దామోదర్, కె నవ జీవన్, పాల్గొన్నారు.